# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 17, మే 2025 16 పేజీలు




## ప్రజలు పర్యావరణహిత
# ఉత్పత్తులను వాడాలి..

ఖైదీల కాలం వృథా కాకుండా వస్తువుల తయారీ..

రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా,

సరస్వతి పుష్కరాలలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్ ప్రారంభోత్సవం

2లో..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: ఖైదీలు జైలులో ఉన్నప్పుడు సమయం వృథా చేయకుండా కారాగార శాఖ మై నేషన్, వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాల ద్వారా తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా అన్నారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్‌ను సౌమ్య మిశ్రా ప్రారంభించారు.

## మెరుగైన బోధన అందించేందుకు
# పటిష్ట కార్యాచరణ



2లో

### వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బాలుర, బాలికల జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

### ప్రతి హిందువు ఈ యాత్రలో పాల్గొనాలి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




16లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్‌లో ఈనెల 22న నిర్వహించబోయే “హిందూ ఏక్తా యాత్ర” తెలంగాణలో ఓ సంచలనం కాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. హిందువుల సంఘటిత శక్తి చాటేలా, దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా, సంతుష్టీకరణ పేరుతో ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మధ్య విబేధాలు సృష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నాయకుల చెంప చెళ్లుమనేలా “హిందూ ఏక్తా యాత్ర”ను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తామన్నారు.







# మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

## వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బాలుర, బాలికల జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత, సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలి..

## సరస్వతి పుష్కరాలలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్ ప్రారంభించిన సౌమ్య మిశ్రా

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** ఖైదీలు జైలులో ఉన్నప్పుడు సమయం వృథా చేయకుండా కారాగార శాఖ మై నేషన్, వేస్ట్ టు వెల్త్ కార్యాక్రమాల ద్వారా తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా అన్నారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్ , వరంగల్ కేంద్ర కారాగార అధికారి శ్రీ టి. కలాసాగర్ గారు పాల్గొన్నారు. ఈ స్టాల్లో ఖైదీలు తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి సేకరించిన పుష్పాలను వినియోగించి తయారు చేసిన అగరబత్తులు వేస్ట్ టు వెల్త్ అనే తెలంగాణ కారాగార శాఖ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతితో తయారు చేసిన సబ్బులు, నేసిన వస్త్రాలు, దుర్రీలు వంటి ఉత్పత్తులు ఖైదీలకు అందిస్తున్న ఉద్యోగపరమైన శిక్షణను ప్రతిబింబించాయి. ఈ



కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఉత్పత్తుల నాణ్యత మరియు సామాజిక స్ఫూర్తి ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానంతరం, మంత్రులు, అధికారులు పుష్కరాల పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతను వెల్లడించారు. కారాగార శాఖ మై నేషన్ మరియు "వేస్ట్ టు వెల్త్" వంటి కార్యక్రమాల ద్వారా సంస్కరణ, పర్యావరణ శ్రేయస్సు మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ఖైదీల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో ముందుంటోంది.

## ఇసుక స్టాక్ యాడ్ ఏర్పాటుచేయు చేయాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

నిర్మాణ రంగంలో ఆరంభం నుండి బేస్మెంట్ , స్లాబ్ ఫినిషింగ్ చివరి వరకు ప్రధానంగా వినియోగించబడే మెటీరియల్ చివరకు నిర్మాణ రంగంలో మరమ్మతులకు సంబంధించి ఇసుక అవసరం ఉన్నందున జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం రాత్రి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతిగృహంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లచే మంత్రి శ్రీనివాసరెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహించారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగానికి ప్రధానంగా అవసరమయ్యే ఇసుకను అందుబాటులో ఉంచటం ఒకవిధంగా ప్రభుత్వ బాధ్యత అన్నారుఇసుక అందుబాటుకు సంబంధించి జగిత్యాల పట్టణంతోపాటు జగిత్యాల గ్రామీణ ప్రాంత మండలానికి చెందిన గ్రామాలకు స్థానికంగా ఏవిధమైన నదులు గాని వాగులు గాని అందుబాటులో లేకపోవటంతోపాటు గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహింపబడిన స్టాక్ పాయింట్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు సంవత్సర కాలంపైబడి నిలిపివేయటంతో నిర్మాణ రంగానికి కావలసిన ఇసుకను పొందుటకు నిర్మాణాలకు స్థానికంగా ఇసుక అందుబాటులో లేకపోవుటతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్రమ ఇసుక రవాణా చేసేవారు ప్రభుత్వ పనులు అనే నెపంతో ఎం .జి ఎన్. ఆర్ .ఈ. జి. ఎస్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు కావలసిన ఇసుకను సంబంధిత రెవెన్యూ అధికారులచే ఏవిధమైన అనుమతులు పొందకుండ వారు తరలించే టిప్పర్స్ లకు ప్రభుత్వ అవసరాలకు అనే ఫ్లెక్సీ తగిలించి, ఇసుకను జగిత్యాల పట్టణానికి 24శ్రీ7నిత్యం అక్రమ రవాణా చేయడం జరుగుతుందని వాస్తవంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబడే ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులకు అవసరమగు ఇసుక అంచనాను వర్క్ ఎస్టిమేట్ లో చేర్చబడటం అట్టి ఇసుక అంచనాకు అవసరమగు నిధులు కూడా సమకూర్చబడటం జరుగుతుంది ఇటువంటి పరిస్థితులలో వర్క్ ఎస్టిమేట్ లో చేర్చబడే అవసరమగు ఇసుకను ప్రభుత్వ పనులు అని ఇసుకను ఏవిధమైన అనుమతులు లేకుండ సేకరించబడటం ఇసుక అక్రమ వినియోగానికి గురవుతుందన్నారుకావున జిల్లాలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులకు ఉపయోగించబడిన ఇసుక సేకరణ ఉచితంగా, అక్రమ మార్గాన తరలించబడుతున్నదని భావిస్తున్న తరుణంలో, ఇట్టి అక్రమ ఇసుక సేకరణకు సంబంధించి రెవెన్యూ డిపార్ట్మెంట్ మైనింగ్ డిపార్ట్మెంట్ తో ప్రత్యేకంగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ రంగంతోపాటు ఇతర ప్రభుత్వ పనులు మరియు స్వంత నిర్మాణాలకు సంబంధించి కూడా ఇసుక అందుబాటులో ఉంచవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని గతంలో స్టాక్ పాయింట్ గా వినియోగింపబడినటువంటి ధరూర్ క్యాంప్ రామాలయం సమీపాన ఉన్నటువంటి ప్రస్తుత కలెక్టరేట్ భవన సముదాయం వెనకవైపు ఉన్నటువంటి స్థలం స్థానికులు ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న పరిస్థితులలో జగిత్యాల పట్టణంలోని గాని సమీపాన గాని స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయుటకు వేరే స్థలాన్ని గుర్తించి అక్కడి నుండి ఇసుక వినియోగదారులకు ప్రభుత్వం మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అందజేయాలని ప్రస్తుతము జగిత్యాల పట్టణానికి సమీపాన దాదాపు 50 కె. ఎం పరిధిలో సిరిసిల్ల కరీంనగర్ సమీపాన ఇసుక క్వారీలు అందుబాటులో ఉన్నందున జగిత్యాల పట్టణంలో సాండ్ స్టాక్ యాడ్ ఏర్పాటు చేయుటకు జగిత్యాల కరీంనగర్ గీతా విద్యాలయం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఉన్నటువంటి ధర్మశాల రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నకు చెందిన ఖాళీగా ఉన్నటువంటి దాదాపు 5=00 ఎకరాల పైబడిన స్థలంలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయకలిగినచో స్థానికంగా అవసరమయ్యే ఇసుక అందుబాటులోకి తెచ్చే అవకాశముంటుదని కావున జిల్లా కలెక్టర్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా నిర్వహించబడినటువంటి ఇసుక సాండ్ స్టాక్ పాయింట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ కు అనుబంధంగా ఖాళీగా ఉన్నటువంటి ధర్మశాల రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఖాళీ స్థలం ఎంపిక చేసి అందులో నిర్వహింపబడేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అంతకుముందు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు సంజయ్ కుమార్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల మండలం రూరల్ జాబితా పూర్ గ్రామానికి చెందిన నీలం నర్సయ్య కూతురు నీలం మోనిక చిగురు మామిడి మండలం సుందాన గిరి వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు పాలేపు రాజేంద్ర ప్రసాద్ అంకం సతీష్ రాజా గౌడ్ ములసపు మహేష్ రాజు అంజన్న రమేష్ రాజు సంతోష్ విజయ్ మల్లారెడ్డి బక్కయ్య తదితరులు ఉన్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో చింతకుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు

*జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త ;*

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం



లో శ్రీ ధనలక్షి ్మ సేవా సమితి అధ్వర్యంలో ఏడవ శుక్రవారం సంకట హార చతుర్ధి రోజున అమ్మవారికి కుంక ుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు .మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు లత, పద్మావతి, శ్రీ నిజ, లక్షి ్మ ఖితదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారంలో భూభారతి సదస్సు పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*

:జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శనివారం నాడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష ్మణ్ కుమార్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుగ్గారం మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తొలగించని గ్రానైట్ రాయితో రోడ్డు ప్రమాదం

## క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో తరలింపు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

రోడ్డు మీద గత కొన్ని రోజుల కిందట లారీ నుండి జరిపడిన గ్రానైట్ రాయి వలన శుక్రవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదం లో బైకు, టాటా ఏసీ ఎదురెదురుగా ఢీకొట్టుకున్న ఘటన లో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గట్టు దుద్దునపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ హుస్నాబాద్ మండలం మల్లంపల్లి లో పెళ్లి కార్యక్రమానికి హాజరై బైక్ పై తిరిగి వస్తున్న క్రమంలో చిగురుమామిడి మండలం, సీతారాంపూర్ స్టేజి సమీపంలో మూలమలుపు, (క్రాసింగ్) వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న టాటా ఏసీ ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ సమాచారం అందుకున్న చిగురు మామిడి 108 సిబ్బంది హుటాహుటిన నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడ్ని పరిశీలించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోలోజు సదాచారి క్షతగాత్రునికి కాలు, చేయి విరిగిందని గమనించి, రక్తపు గాయాలను అదుపు చేసి, అతనితో ఎవరూ లేనందున వారి బంధువులకు సమాచారం అందించి, పైలట్ సందవేణి శ్రీకాంత్ సహాయంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. సంఘటన స్థలాన్ని సందర్శించి, ప్రమాద కారణాలను ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ అడిగి తెలుసుకున్నారు. రోడ్డుపై గ్రానైట్ రాయిని తొలగించక పోవడం వలన తరుచు ప్రమాదాలు జరిగితున్నాయని వాహన దారులు అంటున్నారు.



# . మహిళ పేరిట ఎర

## చిత్రహింసలకు గురిచేసి దోపిడి

## ఇద్దరి అరెస్ట్ మరొకరు పరారీ

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

జల్సాలకు అలవాటుపడిన యువకులు డబ్బులు సంపాదించుకునేందుకు అడ్డదారిలో వెళ్లి కటకటాల పాలయ్యారు. ఏకంగా ఒక మహిళ పేరిట అమాయక యువకులను ఫోన్ లు చేసి కామవాంఛ తీరుతామని ఆశ చూపి దోపిడీకి పాల్పడ్డారు. ఎన్నో రోజులుగా జరుగుతున్న పోలీస్ ల నిరక్ష్యంతో అమాయకులు ఫిర్యాదు చేయకపోవడం తో వెలుగు చూడని ఈ దోపిడి ఎట్టకేలకు బట్టబయలైంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి మండలంలోని చింతకుంట శాంతినగర్ ప్రాంతానికి చెందిన సరళ సందీప్ (19) మరో ఇద్దరు స్నేహితులు మల్కాపూర్ లక్ష్మీపూర్ ప్రాంతానికి చెందిన పొన్నాల ప్రణయ్ కుమార్ (18) ఎండి రెహాన్ లు జల్సా లకు అలవాటు పడి ఖర్చులకు డబ్బులు సరిపోక దోపిడీలకు పాల్పడేందుకు కొత్త రకం పన్నాగం పన్నారు. మహిళ పేరిట కామవంచ తీరుస్తానంటూ వాట్సాప్ లో యువకులకు మెసేజ్ చేస్తారు. ఆ మెసేజ్ లకు స్పందించి ఆకర్షితులైన యువకులను చాటింగ్ లతో మభ్యపెడుతారు. ప్రధాన నిందితుడు సరళ సందీప్ ఈనెల 6న తన ఫోన్ నెంబర్ ద్వారా మంచిర్యాల ప్రాంతానికి చెందిన హరిబాబు (25) కు వాట్సాప్ లో హాయ్ అయాం పూజ అంటూ మెసేజ్ చేశాడు. ఆ మెసేజ్ కు స్పందించి మంచిర్యాల ప్రాంతానికి చెందిన యువకుడు చాటింగ్ ప్రారంభించాడు. కామవాంఛ తీరుస్తానంటూ ఆశ చూపడంతో అది నమ్మిన యువకుడు ఈనెల 11న కరీంనగర్ కు చేరుకున్నాడు. తనతో చాటింగ్ చేస్తున్న మొబైల్ నెంబర్ కు ఫోన్ చేశాడు. తను కరీంనగర్ కు చేరుకున్నట్లు చెప్పాడు. పథకం ప్రకారం దోపిడీ చేసేందుకు సిద్ధమైన ముగ్గురు యువకులు కొత్తపల్లి మండల కేంద్రంకు రమ్మని చెప్పారు. ఇందులో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై సదరు యువకుడి వద్దకు చేరుకుని మాట్లాడి ముందే అనుకున్న ప్రకారం తాము ఎక్కడైతే దోపిడీ చేయాలని నిర్ణయించుకున్నారో ఆ ప్రాంతానికి ఇందులో సభ్యుడైన ఎండి రెహాన్ ముందే అక్కడకు వెళ్లి ఉంటాడు. మనం వెళ్లాలనుకున్న ప్రాంతానికి బస్సులు ఆటోలు ఉండవు, బైక్ పైన వెలుదామంటూ ఆ యువకులు సదరు యువకుడిని ఎక్కించుకొని ముందే నిర్ణయించుకున్న వెలిచాల గ్రామ శివారులోని పొలాల కు ఆనుకొని ఉన్న ఒక కంటైనర్ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడికి చేరుకున్న వెంటనే మంచిర్యాల ప్రాంతానికి చెందిన యువకుడు హరిబాబును చిత్రహింసలకు గురి చేసి 50 వేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోయినట్లయితే చంపుతామని బెదిరించారు. దీంతో భయభ్రాంతులకు గురైన యువకుడు తన వద్ద ఉన్న 10వేల నగదు, బంధువులు స్నేహితులకు ఫోన్ చేసి మరో 12 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా తెప్పించికుని ఆ మొత్తాన్ని ట్రాన్స్ఫర్ చేసి తీసుకున్నారు. తర్వాత సదరు యువకుడిని అక్కడనే వదిలేసి వెళ్లిపోయారు. ఈ ముగ్గురు ముఠా సభ్యుల దోపిడీకి గురైన బాధిత యువకుడు కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో శుక్రవారం రేకుర్తి బస్టాండ్ ప్రాంతంలో నేరానికి పాల్పడిన ఇద్దరు యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. యువకులు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకునీ సి ఐ నిరంజన్ రెడ్డి సమక్షంలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి మీడియా కు వివరాలు వెల్లడించారు. మరొక నిందితుని కోసం గాలిస్తున్నామని సిఐ తెలిపారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని ఉన్నతాధికారులు చెప్పే సూచనలు పాటించకపోవడం కొత్తపల్లి పోలీసుల నిరక్ష్యంను బయటపడుతుంది. ఈ నెల 6 న నేరం జరిగితే కేసు నమోదు చేసినట్లు చెప్తున్న కొత్తపల్లి పోలీసులు సమాచారం మీడియాకు తెలపకపోవడం అనుమానాలకు తావిస్తుంది. మరోవైపు నిందితులు గతంలో కూడా ఈ తరహా నేరాలకు పాల్పడి జువెనైల్ హోం లో శిక్ష అనుభవించినట్టు చెప్పిన పోలీసులు నిందితులు ఇంతకాలం నేరాలు చేస్తుంటే ఏం చేశారో అధికారులకే తెలియాలి. కేసులు నమోదు చేసినప్పుడు చెప్పని పోలీసులు నిందితులు దొరికితే మాత్రమే వివరాలు చెప్తారని ఈ



# తీరు మార్చుకోకపోతే పీడీ యాక్ట్ ..

## రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ..

## రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్ లను అమలు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం సిఐ ఏ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి పొందాలని సూచించారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోతే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండటమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి తో పాటు 25 మంది హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు

*రాయపర్తి ప్రభాతవార్త మే 16*

రాయపర్తి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఎం. సతీష్ కుమార్, రాయపర్తి



గ్రామంలో ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి వాడ ఇల్లు ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి. వారికి ఉన్నతమైన విద్యను అందిస్తూ మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా పిల్లలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తగిన శిక్షణ పొంది ఉంటారు. మన ఊరి బడిలోనే చేర్పించండి. అని తెలియజేశారు. బడి మనదే, బాధ్యత మనదే, ప్రభుత్వ బడి, ప్రజల బడి, అనే కరపత్రాలు కొట్టించి ప్రవేట్ కన్నా మేమే అత్యుత్తమైన బోధన చేస్తామని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో, ఉపాధ్యాయురాలు, ఎం స్వాతి, ఎం శ్రీదేవి, బి లక్ష్మి, ఉపాధ్యాయులు, కే మురళి, కె వివేక్, డి నరేష్, ఎం రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

## పుష్కరాలకు పోటెత్తిన మహాలక్ష్మి లు కాలేశ్వరం కు

## మొదటిరోజు గురువారం 6,500 మంది ప్రయాణికులు

## రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు

*మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని తొమ్మిది డిపోల నుండి కాలేశ్వరం కు మొదటిరోజు 6,500 మంది ప్రయాణికులు, రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. అత్యధికంగా హనుమకొండ, భూపాలపల్లి నుండి ప్రయాణికులు కాలేశ్వరం ప్రయాణించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రయాణికులు హనుమకొండ భూపాలపల్లి నుండి అత్యధిక ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. అత్యధిక భాగం మహాలక్ష్మి పథకం ప్రయాణికులు (మహిళా ప్రయాణికులు) ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఆర్టీసీకి, మహిళ ప్రయాణికులకు వరంగా మారిందని అన్నారు. శనివారం నుండి అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించవచ్చని అంచనా వేస్తున్నామని, ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కర ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని అన్నారు. సురక్షిత ప్రయాణానికి ప్రమాద రహిత ప్రయాణానికి మరో పేరే ఆర్టీసీ అని, ప్రజలందరూ ఆర్టీసీ ని ఆదరించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అన్నారు. పుష్కరాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు మరియు మహాలక్ష్మి పథకం అమలుకు అత్యధిక బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కర ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త ద్వారా సరస్వతి పుష్కర ప్రయాణికులకు తెలియజేశారు.



Change of Name

I, **Vennampalli Kavitha**, daughter of Vennampalli Siddaiah, residing at Sai Ram Nagar, Jagtial, Telangana - 505327, have changed my name to **Amanaganti Vasundhara** for all future purposes.

# ఇసుక స్టాక్ యాడ్ ఏర్పాటుచేయు చేయాలి

-నిర్మాణ రంగానికి కావలసిన ఇసుక స్థానికంగా అందుబాటులోఉంచాలి
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



నిర్మాణ రంగంలో ఆరంభం నుండి బేస్మెంట్ స్లాబ్ ఫినిషింగ్ చివరి వరకు ప్రధానంగా వినియోగించబడే మెటీరియల్ చివరకు నిర్మాణ రంగంలో మరమ్మతులకు సంబంధించి ఇసుక అవసరం ఉన్నందున జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం రాత్రి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతిగృహంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లచే మంత్రి శ్రీనివాసరెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహించారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగానికి ప్రధానంగా అవసరమయ్యే ఇసుకను అందుబాటులో ఉంచటం ఒకవిధంగా ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఇసుక అందుబాటుకు సంబంధించి జగిత్యాల పట్టణంతోపాటు జగిత్యాల గ్రామీణ ప్రాంత మండలానికి చెందిన గ్రామాలకు స్థానికంగా ఏవిధమైన నదులు గాని వాగులు గాని అందుబాటులో లేకపోవటంతో పాటు గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహింపబడిన స్టాక్ పాయింట్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు సంవత్సర కాలంపైబడి నిలిపివేయటంతో నిర్మాణ రంగానికి కావలసిన ఇసుకను పొందుటకు నిర్మాణాలకు స్థానికంగా ఇసుక అందుబాటులో లేకపోవుటతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్రమ ఇసుక రవాణా చేసేవారు ప్రభుత్వ పనులు అనే నెపంతో ఎం .జి ఎన్. ఆర్ .ఈ. జి. ఎస్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు కావలసిన ఇసుకను సంబంధిత రెవెన్యూ అధికారులచే ఏవిధమైన అనుమతులు పొందకుండ వారు తరలించే టిప్పర్స్ లకు ప్రభుత్వ అవసరాలకు అనే ఫ్లెక్సీ తగిలించి, ఇసుకను జగిత్యాల పట్టణానికి 24 గంటలు నిత్యం అక్రమ రవాణా చేయడం జరుగుతుందని వాస్తవంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబడే ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులకు అవసరమగు ఇసుక అంచనాను వర్క్ ఎస్టిమేట్ లో చేర్చబడటం అట్టి ఇసుక అంచనాకు అవసరమగు నిధులు కూడా సమకూర్చబడటం జరుగుతుంది ఇటువంటి పరిస్థితులలో వర్క్ ఎస్టిమేట్ లో చేర్చబడే అవసరమగు ఇసుకను ప్రభుత్వ పనులు అని ఇసుకను ఏవిధమైన అనుమతులు లేకుండ సేకరించబడటం ఇసుక అక్రమ వినియోగానికి గురవుతుందన్నారు.కావున జిల్లాలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులకు ఉపయోగించబడిన ఇసుక సేకరణ ఉచితంగా, అక్రమ మార్గాన తరలించబడుతున్నదని భావిస్తున్న తరుణంలో, ఇట్టి అక్రమ ఇసుక సేకరణకు సంబంధించి రెవెన్యూ డిపార్ట్మెంట్ మైనింగ్ డిపార్ట్మెంట్ తో ప్రత్యేకంగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ రంగంతోపాటు ఇతర ప్రభుత్వ పనులు మరియు స్వంత నిర్మాణాలకు సంబంధించి కూడా ఇసుక అందుబాటులో ఉంచవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని గతంలో స్టాక్ పాయింట్ గా వినియోగింపబడినటువంటి ధరూర్ క్యాంప్ రామాలయం సమీపాన ఉన్నటువంటి ప్రస్తుత కలెక్టరేట్ భవన సముదాయం వెనకవైపు ఉన్నటువంటి స్థలం స్థానికులు ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న పరిస్థితులలో జగిత్యాల పట్టణంలోని గాని సమీపాన గాని స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయుటకు వేరే స్థలాన్ని గుర్తించి అక్కడి నుండి ఇసుక వినియోగదారులకు ప్రభుత్వం మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అందజేయాలని ప్రస్తుతము జగిత్యాల పట్టణానికి సమీపాన దాదాపు 50 కె. ఎం పరిధిలో సిరిసిల్ల కరీంనగర్ సమీపాన ఇసుక క్వారీలు అందుబాటులో ఉన్నందున జగిత్యాల పట్టణంలో సాండ్ స్టాక్ యాడ్ ఏర్పాటు చేయుటకు జగిత్యాల కరీంనగర్ గీతా విద్యాలయం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఉన్నటువంటి ధర్మశాల రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నకు చెందిన ఖాళీగా ఉన్నటువంటి దాదాపు 5 ఎకరాల పైబడిన స్థలంలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయకలిగినచో స్థానికంగా అవసరమయ్యే ఇసుక అందుబాటులోకి తెచ్చే అవకాశముంటుదని కావున జిల్లా కలెక్టర్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా నిర్వహించబడినటువంటి ఇసుక సాండ్ స్టాక్ పాయింట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ కు అనుబంధంగా ఖాళీగా ఉన్నటువంటి ధర్మశాల రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఖాళీ స్థలం ఎంపిక చేసి అందులో నిర్వహింపబడేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అంతకుముందు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కోరుట్ల మున్సిపల్ ముందు రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి వాసం వేదవ్యాస్ మోన దీక్ష

కోరుట్ల, ప్రభాతవార్త :



తన స్నేహితుడు మున్సిపల్ కాంట్రాక్ ఉద్యోగి జగదీష్ , రియల్ ఎస్టేట్ రామారావు 5 లక్షలు తీసుకొని నమ్మించి మోసం చేశాడని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి వాసం వేదవ్యాస్ మోన దీక్ష శుక్రవారం చేపట్టాడు. ఈ సందర్భంగా వేదవ్యాస్ మాట్లాడుతూ స్నేహం ముసుగులో చిననాటి స్నేహితుడు తనకు ద్రోహం తలపెట్టాడని, మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తోపారపు జగదీశ్వర్ ఒడ్నాల రామారావుకు ఇప్పించిన నా డబ్బులు ఇప్పించాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. వారు ఇచ్చిన చెక్కులు, బాండ్ పేపర్, తదితర వాటితో చట్ట పరిధిలో న్యాయపోరాటం చేస్తానన్నారు. మాజీ సైనికోద్యోగిగా నన్ను ఇంతలా ఇబ్బందులకు గురిచేస్తున్న వీరిద్దరి వ్యవహారాన్ని గౌరవ న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి కేసు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు.

## గడి పాఠశాలలో బడిబాట కార్యక్రమం పై పేరెంట్స్,అంగన్వాడి టీచర్స్ లతో సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్, ఆర్, యస్, పి, క్యాంప్ గడి కల్లూరు రోడ్ పాఠశాల యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి బాట కార్యక్రమం విజయవంతం చేయాలని ఉద్దేశ్యంతో పేరెంట్స్ ,అంగన్వాడి టీచర్స్ లతో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నెల16 నుండి ఈ నెల 29 వరకు సర్వే నిర్వహించి సర్వేలో ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు,పాఠశాల డ్రాప్ అవుట్ లు ,ప్రత్యేక అవసరాల గల పిల్లలు,గుర్తించి వాటి వివరాలను 30తేదీ వరకు సేకరించి సమర్పించాలని ఉద్దేశ్యంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు పూర్ణ చందర్, సి ఆర్ పి లు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, అంగన్వాడి టీచర్స్ హిమగిరి, యం.పద్మ, లక్ష్మి,పి. పద్మ, రాజమణి, సునీత, స్వప్న, ప్రసన్న లక్ష్మి,రాధ పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

ఆల్ఇండియా అంబేద్కర్‌యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్‌బొంకూరి మధు

గోదావరిఖని, ప్రభాతవార్త:



జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటోను ఫ్లెక్సీపై పెట్టకుండా అవమానించిన దేవాదాయశాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆల్ఇండియా అంబేద్కర్‌యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్‌బొంకూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి దయతో రాజకీయాల్లోకి వచ్చిన కొంతమంది కాంగ్రెస్‌పార్టీ నాయకులు, జి.వెంకటస్వామి కుటుంబంపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్ర మంత్రిగా కొనసాగిన వెంకటస్వామి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించారన్నారు. వెంకటస్వామి కుటుంబీక్కులైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్‌వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్‌వెంకటస్వామిపై విషం కక్కే ఉద్దేశంతోటే కాంగ్రెస్‌పార్టీకి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణను అవమానిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్లమెంట్‌నియోజకవర్గ పరిధిలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పెద్దపల్లి పార్లమెంట్‌పరిధిలో ప్రజలు, దళిత వర్గాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, కాంగ్రెస్‌పార్టీలోని కొంతమంది నేతలు చేస్తున్న కుట్రపూరిత వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కరాల ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటో పెట్టకుండా అవమానించడమే కాక, వంశీకృష్ణకు మద్దతుగా నినాదాలు చేస్తున్న దళిత వర్గాలను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఆల్ఇండియా అంబేద్కర్‌యువజన సంఘం, దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున సిఎం క్యాంప్‌ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## నక్సలైట్ వీరుడు నారాయణ మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని సర్వరాజు పూర్ గ్రామానికి చెందిన నక్సలైట్ వీరుడు పొట్టవత్తిని నారాయణ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దాదాపు ఏడు సంవత్సరాలు అజ్ఞాతవాసంలో గడిపి, మరి కొన్ని సంవత్సరాలు కూడా ఆ యొక్క సంస్థలోని పని చేసి, అవినీతి, మచ్చ లేని వ్యక్తిగా నారాయణ జీవించాడు. నారాయణ మృతి పట్ల పలువురు మాజీ సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## వాసం వేదవ్యాస్ చేస్తున్న ఆరోపణలు నిరాధారం

కోరుట్ల, ప్రభాతవార్త :



రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి వాసం వేదవ్యాస్ తమపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని తోపారపు జగదీశ్వర్, ఒడ్నాల రామారావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత వ్యసనాలకు బానిసై ఆరోగ్యం, సంసారం నాశనమైన మా స్నేహితుని వెనకుండి కొందరు తనతో ఇలా తప్పుడు ప్రచారాలతో మీడియా ముందుకు తీసుకు వచ్చారన్నారు. వేద వ్యాసం వద్ద మా చెక్కులు, ప్రాంసరి నోట్, బాండ్ పేపర్ లు ఉన్నాయని, లీగల్ గా పోలీస్ స్టేషన్, కోర్టు వెళ్ళవచ్చు కానీ కేవలం ప్రచారం కోసం ఇలా తను చేసిన దేశసేవ గురించి ప్రస్తావించడం సబబు కాదన్నారు. నేను వేదవ్యాస్ వద్ద తీసుకున్న 5లక్షలకు గాను ఇప్పటి వరకు 5,60,770 ఆన్లైన్, బ్యాంకు ద్వారా అందించడమే కాక క్యాష్ ద్వారా 1లక్ష పైన ముట్టచెప్పడం జరిగిందని, ఈ లావాదేవీలకు సంబంధించిన అన్ని ఆధారాలున్నాయని, తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై లీగల్ గా ముందుకు వెళ్తామని తెలిపారు.

## ఈనెల 20న శ్రీ సాయిరామ ఆలయ 33వ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయ 33 వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విశేష పూజలు నిర్వహించబడుతాయని, ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టరేట్ పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని,



వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో ..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు



లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత, సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

## 18 న ప్రకృతి వ్యవసాయం పై ఒకరోజు శిక్షసురభి గోశాల ఆధ్వర్యంలో గో ఆధారిత రైతు శిక్షణ శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:జగిత్యాల మండలం టాటి పెల్లి సురభి గోశాల ఆధ్వర్యంలో రైతులకు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గోశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తురగ రాజిరెడ్డి, బందారి కమలాకర్ రావు లు శుక్రవారం తెలిపారు. ఈనెల 18 ఆదివారం ఉదయం 8.00 నుండి సాయంత్రం వరకు సురభి గోశాల ఆవరణలో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ సౌభాగ్యం, సామాన్య ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వికాసం, పర్యావరణ పరిరక్షణ కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపూర్ కు చెందిన దక్షి ణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు నాగరాజు, ప్రకృతి వ్యవసాయ రైతు, శిక్షకులు రవీంద్ర నాయక్, మురళీధర గోశాల నిర్వాహకులు చెన్నమనేని పద్మ, గ్రామ వికాస ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యే ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులు సతీ సమేతంగా హాజరై శిక్షణ పొంది సమాజానికి రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివరాలకు 9440950647 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారా ఏక రూప దుస్తులను ప్రతి విద్యార్థి కొలతల ప్రకారం మంచి నాణ్యతతో కుట్టించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు డి.దుర్గ ప్రసాద్ అన్నారు శుక్రవారం రోజున జగిత్యాల ధరూర్ గ్రామంలో మథర్ థెరిసా గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ సభ్యురాళ్లు కుడుతున్న ఏకారూప దుస్తుల యూనిట్ ని సందర్శించారు దుస్తుల తయారీ విధానం ఎన్ని పాఠశాలలు ఎంత మందికి కుడుతున్నారు తదితర అంశాలను సభ్యులను అడిగి తెలుసుకున్నారుసెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తుందని అలాగే సకాలంలో దుస్తులు అందివ్వాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతు జిల్లాలో



667 పాఠశాలల్లో 47963 విద్యార్థులకు రెండు జతల చొప్పున దుస్తులు కుట్టించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మహేష్ ఎపియం వి. గంగాధర్ సి. సి. పి.విద్యాసాగర్ వి. ఓ. ఏ. బాలే విజయ మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.గంగాభవాని యూనిట్ సభ్యురాలు పులి సంగీత సుద్దాల జ్యోతి నవ్య విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 05 రోజులు జైలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

..జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ొ తనిఖీలో దేవాండ్ల శ్రీధర్, తండ్రి: పుల్ల రావు, 27, భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి 482 ఏం జి/100 ఏం ఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా, అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగా అతనికి 05 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తెలిపారు..

# జగిత్యాల వార్త

## తొలి తరం నక్సలైట్ నారాయణ సార్ ఇక లేరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సామాజిక తత్వవేత్తయుగకర్త తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు తీవ్ర సంతాపం! ఆయన జగిత్యాల జైత్రయాత్ర యాత్ర నిర్మా త ల్లో ఒకరు. ఆయనను అందరు నారాయణ సార్ అని పిలుస్తారు. ఉద్యమంలో, జైలు లోపల కూడా సిద్ధాంత అధ్యయన తరగతులు చెప్పడంతో ఆయన్ని అందరు రాయణ సార్ అని పిలుస్తారు. ఆయన ది కోరుట్ల సమీపంలోని కల్లూరు గ్రామం పక్కన గల పల్లె. దాన్ని పల్లె అని పిలుస్తారు. . అందువల్ల పల్లెమీది నారాయణ, కల్లూరు నారాయణ అని కూడా పిలుస్తారు. ఆయన పూర్తిపేరు పండుగ నారాయణ. ఆ పల్లె పేరు సర్పరాజ్ పల్లె అని ఎవరికీ పెద్దగా తెలియదు. వారి మృతికి తీవ్ర సంతాపం. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు నారాయణ ప్రజల మనిషి. ..కరీంనగర్ జిల్లాలో ఎదిగి వచ్చిన తొలి తరం నక్సలైట్ నాయకులలో నారాయణ సార్ ఒకరు. మూడు నెలలుగా లివర్ అన్న వాహిక వద్ద ఏర్పడిన కంతితో, జాండిస్ వ్యాధితో జీర్ణవ్యవస్థ వ్యవస్థకు అడ్డ పడి ఆపరేషన్ అయ్యి కోలుకున్నారు తిరిగి లీక్ కావడం తో మేనెల 15 వతేదీ గురువారం అర్థరాత్రి తరువాత తుది శ్వాస విడిచారు. వారికి భార్య ఒక కొడుకు ఒక బిడ్డ. 1968 లో వయాసి చేసిన నారాయణ కొంత కాలం ప్రయివేటు బడి నడిపారు. ఆ వెంటనే ఉద్యమంలో రారు. ఆయన వయస్సు 75 ఏళ్ల . ఈ రోజు క్రవారం 16 మధ్యాహ్నం అంత్య క్రియలు నిర్వహించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్పు లు లక్ష్మణ్ కుమార్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



:జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

# జాతీయ వైద్య విధాన సవరణ కమిటీ సభ్యుడిగా గంగసాగర్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ,ఆమోదానికి సంబంధించిన కమిటీ సభ్యుడిగా మెటుపల్లి పట్టణ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ ను ఐఎంఏ జాతీయ అధ్యక్షులుడాక్టర్ దిలీప్ భానుశాలి నియమించడం పట్ల,గంగసాగర్ దంప తులను మెట్పల్లి ఐఎంఏ అసోసియేషన్ తరపున శుక్రవారం పట్టణంలో సన్మానం చేసి,భానుశాలి కి కృత జ్ఞతలు తెలియ చేశారు. అనంతరం పలువులు ఐఎంఏ సభ్యు లు మాట్లాడుతూ. వైద్యులు గంగసాగర్ ఐఎంఏ స్టేట్ కమిటీ సభ్యుడిగా,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా పలుమార్లు ఎన్నో పదవులు పొందారని,పట్టణంలో పిల్లల డాక్టర్ గా పేరు సంపాదించుకొని బిజీ షెడ్యూల్లో కూడా ఐఎంఏ అసోసియేషన్ డాక్టర్ల తరపున సమస్యలు పరిష్కరిస్తుంటారన్నారు.అలాగే ఆయన చేసే సామాజిక సేవకు జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, అందుకే జాతీయ స్థాయిలో ఆరుగురి సభ్యులలో మెట్పల్లికి ఈ గౌరవం డాక్టర్ గంగాసాగర్ ద్వారా దక్కిందని పలువురు డాక్టర్లు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి. రవి,జాయింట్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ బాబు,డాక్టర్ జాకబ్ కిరణ్,డాక్టర్ రాజేశ్వర్,డాక్టర్ సాయి కృష్ణ,డాక్టర్ సాగర్ పటేల్, మహిళా వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఆర్టీసీ బస్ లలో ప్రయాణికులను గౌరవించాలి

డిపో మేనేజర్ దేవరాజ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్ లలో ప్రయాణికులను సిబ్బంది గౌరవించాలని మెటుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ అన్నారు.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల మర్యాద దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రయాణికులకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో స్వీట్లు, పూలను అందచేశారు.అలాగే మొబైల్ లో ఆర్టీసీ గమ్యం యాప్ ఉన్నవారికి ఆర్టీసీ కీ చైన్ లు అందచేయడం జరిగిందని,ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శుక్రవారం రోజున ఆర్టీసీ బస్టాండ్ లలో నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగానే వరి ధాన్యం కొనుగోళ్లు : మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



మండలంలోని అన్నీ కొనుగోలు కేంద్రాల్లో సజావుగానే వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనుగోలు వేగంగా జరుగుతున్నాయని, మధ్యలో వాతావరణం అనుకూలించక వర్షాలు పడి కాస్త నెమ్మదించినప్పటికీ ప్రస్తుతం వేగంగా జరుగుతూ సుమారు 90 శాతం మేర కొనుగోలు పూర్తయినాయని తెలిపారు. మరొక పది శాతం కొనుగోలు జరగాల్సి ఉన్నాయని అవి కూడా వెంటవెంటనే జరిగి సుమారు ఐదు రోజుల లోపల పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, యామాపూర్ సింగిల్ విండో చైర్మెన్ అంకతి రాజన్న, తిమ్మాపూర్ సింగల్ విండో చైర్మన్ బాస శ్రావణ్,నాయకులు మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, ప్రశాంత్, గూడ రాజు, గిద్దె వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కకు నీరు అందించాలి

కమిషనర్ మోహన్.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం రేగుంటలో నర్సరీని పరిశీలించి, హరితహారం సిబ్బందికి గ్రీన్ ఆప్రాన్లు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేసి ( విత్తనం) వేయడం జరుగుతుందని అన్నారు. నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం జరిగిందని,నర్సరీలో ఉన్న మొక్కలకు ప్రతిరోజు మూడు పూటలా నీటిని అందించాలని సూచించారు.హరితహారం సిబ్బంది వారు నిర్వహించే విధులలో నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి,డి ఈ నాగేశ్వరరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజీబ్, నిజాం,అశోక్,అనిల్,నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్ సెట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ ఎప్ సెట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యం లో అధ్యక్షులు రాంబాబు పట్టణంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులు దేవరశెట్టి శ్రీష,ర్యాంక్ 2187, చాడ విగ్నేష్ ర్యాంక్ 5700 లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు గొప్ప పేరు తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కోట సుమన్,కిరణ్ ఏల్మి రవి,శ్రీనివాస్, రమేశ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## యోగా తో మానసిక ఒత్తిడి దూరం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



యోగా తో మానసిక ఒత్తిడి దూరమవడంతో పాటు,పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుంది అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో యోగా గురువు కోటి కళింగరాజు ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించబడేశ్రీకృష్ణ అష్టంగ యోగ 8 వ బ్యాచ్ శిక్షణ కరపత్రాన్ని జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ఆవిష్కరించారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..పట్టణ, గ్రామీణ ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగస్తులు ఆరోగ్య అభిమానులు ఆధ్యాత్మికత కోసం యోగా కార్యక్రమాని కి విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే 8వ బ్యాచ్ లో ఉదయము ఒక బ్యాచ్, సాయంత్రం రెండో బ్యాచ్, ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఎస్ఆర్ఎస్పి గార్డెన్ లో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతులుగా అవుతారని, అలాగే యోగా ద్వారా మానసిక ఉల్లాసము ఉంటుందని తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కేంద్రంలో పాల్గొనాలని యోగా నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,వెల్ముల శ్రీనివాసరావు,పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,వన్నాల మాధవరెడ్డి,నాయిని సురేష్, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణతో వ్యాధులు దూరం

మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి.



మెట్ పల్లి,ప్రభాతవార్త:

దోమల నివారణతో డెంగ్యూ,తదితర వ్యాధులు దూరం అవుతాయని మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి అన్నారు.మండలం లోని వేంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా,శుక్రవారం వైద్యాధికారి అంజిత్ రెడ్డి అధ్యక్షతన డెంగ్యూ అవగాహన సమావేశము ఏర్పాటు చేసి,గ్రామంలో డెంగ్యూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బేగ్,హెచ్ఈఓ రమేష్ లు మాట్లాడుతూ..సమాజంలో భాగ్యస్వామ్యమైన డెంగ్యూ ను నివారించాలంటే దోమలను నిర్మూలించాలని,ప్రతి మంగళవారము,శుక్రవారం డ్రైడే పాటించి,ఇళ్లలో కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు.అలాగే ఇంటి పక్కన నీరు నిలవకుండా చూడాలని అన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అచ్యుత్ రావు,ఏఎన్ఎం సువర్ణ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి పనులపై పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త



రామగుండం కార్పొరేషన్14వ డివిజన్లో లక్ష్మిపురం ప్రాంతంలో పలు పనులపై సింగరేణి ఆర్జీ 2 అధికారులు డిజిఎం సివిల్ధనుంజయ్, సివిల్సూపర్వైజర్నరేష్తో కలిసి కాంగ్రెస్జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్శుక్రవారం పరిశీలించారు. కాలనీ మెయిన్రోడ్డు, గోదావరిఖని వెళ్లే దారి మధ్యలో లక్ష్మిపురం ప్రాంతంలో బస్షెల్టర్, ఎర్రగుంట చెరువుపై రోడ్డు నిర్మాణం, సింగరేణి ఓసిపి వ్యర్థ నీరు చెరువులోకి మళ్లించడం, బోర్వెల్స్ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్మక్కల శ్రీనివాస్, మహమ్మద్గౌస్, కుంట సది, కనకరాజు, తిరుమల్, రాజు తదితరులున్నారు.

# సిరిసిల్ల వార్త

## రైతు బజార్ ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని రైతు బజార్ ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి అన్నారు. శుక్రవారం రైతు బజార్ ను ఏఎంసి చైర్ పర్సన్ సందర్శించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతు బజార్ లో మౌలిక వసతులను వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులందరూ సద్విని చేసుకొని మార్కెట్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. రోడ్డుపై ఉన్న చిరు వ్యాపారులు రైతు బజార్లో వ్యాపారాలను నిర్వహించుకోవాలన్నారు. ఫిష్ మటన్ వ్యాపారస్తులు రైతు బజార్ లో వినియోగించుకొని వ్యాపారాలు చేసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో నీటి



సౌకర్యం మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామంలో పేద కుటుంబానికి చెందిన మల్లామరి దేవరాజు రేణుక కూతురు మహన్వి శ్రీనివాస్ ల వివాహానికి బిటీఆర్ ఫౌండేషన్ శుక్రవారం టేకు మంచాలు అందించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి దాదాపు పది వేల రూపాయల విలువ చేసే వస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు బోయిని రంజిత్,కర్ల అరుణ్, కర్ల లక్ష్మన్,కట్ట నర్సింహారెడ్డి, సందవేని శేఖర్,మాందాల నరేందర్,మల్లమరి రాజు,మధు,సురేష్, గుడెల్లి అజయ్,గుడెల్లి ప్రకాష్, లకపాక నర్సయ్య, జంగిటి అజయ్, లకపాక శ్రీకాంత్, కుర్ర రాజయ్య, మల్లమారి రాజు, అజయ్, శ్రీనివాస్ ఉన్నారు

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాలేజీ మైదానంలో ఆటో డ్రైవర్లకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలకు సరైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేస్తే నేరమన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదలత్ మెంబర్ భాస్కర్, ఆడెపు వేణు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గణప శివ జ్యోతి,మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గనప మదన్ ల మాతృమూర్తికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగి నివాసంలో కోలుకుంటుండగా మండల బిఆర్ఎస్ నాయకులు వారిని కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు.వైద్యుల సూచన ప్రకారం విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ నేతలు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య,జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు,మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వలకొండ వేణుగోపాలరావు,ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, తాడూరు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నవీన్ రావు,ముత్యం రెడ్డి,తదితరులున్నారు.

## మంత్రి పొన్నం ను కలిసిన కాంగ్రెస్ నేత బాలరాజు యాదవ్.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్ రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కరీంనగర్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నానని బాలరాజు తెలిపారు..



## వీర్నపల్లి మండలంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత ఆధ్వర్యంలో శుక్రవారం రోజు డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివరించడానికి నీటి నిలువలను లేకుండా ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ అనే దోమ కుట్టడం వల్ల వస్తుంది. ఇది పగటిపూటనే కుట్టడం జరుగుతుందని దీనికి ప్రత్యేకమైన చికిత్స లేదాని , నివారణ ఒక్కటే మార్గం మని ఈ డెంగ్యూ వ్యాధి నిర్ధారణ ఎలిసా పరీక్ష ద్వారానే నిర్ధారించవచ్చునన్నారు డెంగ్యూ వ్యాధి లక్షణాలు తీవ్రమైన తలనొప్పి జ్వరం శరీరంపై దద్దుర్లు కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు ఆకలి మందగించడం ఒక్కొక్కప్పుడు ఒంట్లో ప్రాణాలకు ముప్పు కావచ్చునీ అన్నారు అందువల్ల మనము దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు . వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించి నీటి నిల్వలు అన్ని శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలనీ సూచించారు.గ్రామాలలో వీధులన్నీ శుభ్రంగా మురికి మురుగు కాలువలు, డ్రైనేజీలు, చెత్తాచెదారం తొలగించాలి. జ్వరాలు ప్రబలైనప్పుడు స్థానిక ఆరోగ్య సిబ్బందికి వెంటనే తెలియజేయలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, పిఓ మలేరియా డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సారియా అంజుమ్, డిప్యూటీ డెమో రాజు కుమార్, హెచ్ ఈ ఓ లింగం, ఎస్ యు ఓ మోహన్, డీడియం కార్తీక్ , వైద్య సిబ్బంది , ఏ ఎన్ ఎం లు, ఆశలు పాల్గొన్నారు

## ముందస్తు అక్రమ అరెస్టులు సరికాదు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో సీనియర్ నాయకులు,జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ను తంగళ్ళపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి మధు అక్రమ అరెస్టును ఖండించారు.ప్రశ్నించే గొంతును ఎవరు ఆపలేరు అని అన్నారు.ముందస్తు అరెస్టు చేయడం సరికాదు అని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్తారని అన్నారు.మద్దతు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి రమణ రెడ్డి,కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్,పడిగల రాజు,నవీన్ రావ్,బండి జగన్,కడారి నవీన్ రెడ్డి,గుండు ప్రేమ్ కుమార్,నరేష్,రామ గౌడ్,అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## రాష్ట్ర మంత్రులను కలసిని వీర్నపల్లి నాయకులు

వీర్నపల్లి ప్రభాత వార్త:

వేములవాడ రాజన్న దర్శనానికి శుక్రవారం రోజు వచ్చిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి వేములవాడలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులతో కలసి స్వాగతం పలికిన వీర్నపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్, వేములవాడ అసెంబ్లీ ప్రెసిడెంట్ నేత నవీన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగేల రాజు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి,వేములవాడ రూరల్ ఉపాధ్యక్షుడు పొత్తూరి నరేష్, ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్, యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సాయి,పాకల వినయ్,అక్కి సునీల్,ఇర్ఫాన్ షేక్, శశి,కాసర్ల భాస్కర్ తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

.....ఎల్లారెడ్డిపేట,మే 16,ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్ర కోల శంకర్నాగమణి దంపతుల రెండవ కూతురు ముద్రకోల అంజలి బుధవారం రోజున మృతి చెందింది. ఎన్ఆర్ఐ మహమ్మద్ లాలాబాయ్ శంకర్ కుటుంబనికి తన వంతు ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలను అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా లాలాభాయ్ కి శంకర్ కుటుంబ సభ్యులు పూసల సంఘం నాయకులు,కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ పట్టణంలోని గాంధీనగర్ చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ చెక్కులను అందజేశారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ 17 వ వార్డుకు చెందిన యెల్లె పుష్ప కు రూ.14,000/ ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమాకుల ఆంజనేయులు , గడ్డం సుధాకర్ , వంగరి గోపి , సింగం శరత్ , ఎనగందుల వినయ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని గాంధీనగర్ చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ చెక్కులను అందజేశారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ 17 వ వార్డుకు చెందిన యెల్లె పుష్ప కు రూ.14,000/ ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమాకుల ఆంజనేయులు , గడ్డం సుధాకర్ , వంగరి గోపి , సింగం శరత్ , ఎనగందుల వినయ్ తదితరులు పాల్గొన్నారు

## గాలిపెల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. కేంద్రహోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో బిజెపి నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్,మంత్రి అరుణ్,సుదగోని నారాయణ గౌడ్, గోవికారి గణేష్, సుదగోని వినోద్,ఎంధ్ర సాయిగణేష్, మంత్రి వెంకటేష్, పొన్నాల సంపత్,గోకులకొండ కిరణ్, చక్రాల సాయి పాల్గొన్నారు.

## అప్పుల భాధతో యువకుడి ఆత్మహత్య

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

అప్పుల భాధతో యువకుడు ఆత్మ హత్య చేసుకుని బలవన్మరణం చెందిన సంఘటన గ్రామస్తులను కలచి వేసింది. వివరాల ప్రకారం మండలంలోని జవారిపేట గ్రామానికి చెందిమెర్గు సంతోష్ గౌడ్ (35)అనే యువకుడు శుక్రవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు సంతోష్ గౌడ్ తన కున్న ఆటో ద్వారా చుట్టు పక్కల గ్రామాల్లో పత్తి వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. నిలువ నీడ లేకపోవడముతో గత కొద్దీ కాలం క్రితం అప్పు చేసి అదే గ్రామములో నూతన ఇల్లు నిర్మించాడు. వ్యాపారం లో వచ్చిన నష్టం, ఇల్లు నిర్మించడానికి చేసిన అప్పు భారమైంది.దాదాపు 30 లక్షల అప్పు కావడముతో తీవ్ర మనస్తాపానికి గురి అయినట్లు సమాచారం. మామిడి కాయల లోడు ఉందని చెప్పిశుక్రవారం ఉదయం 7 గంటలకు ఇంట్లో నుండి బయటకు వెళ్ళాడు. గాలిపెల్లి శివారులో గల కాలువ వద్ద పురుగుల మందు తాగి మరణించినట్లు భార్య మేరుగు జ్యోతి తెలిపారు.మృతునికి భార్య జ్యోతి, కుమార్తెలు శృతి,హార్షిత,కుమారుడు విశిత్ గౌడ్ లున్నారు.భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నామని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణకై పరీక్షలు

### -- కమిషనర్ సమ్మయ్య

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మున్సి పల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సి పల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య




అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మున్సి పల్ కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కార్డును పంపిణీ చేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్మికుల ఆరోగ్య రక్షణ ప్రధమ బాధ్యతగా మున్సి పాలిటి స్వీకరించిందని ఆయన అన్నారు. కార్మికులు ఆరోగ్యం కోసం ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు జరిపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, పంజాల ప్రతాప్, సత్యం, రాజు, రావుల భూపాల్ రెడ్డి, అశ్విని గాంధీ, కుమార్, రమేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజునే మరో అమ్మాయితో వివాహం చేసుకున్న వరుడు....

### -- నిశ్చితార్థం చేసుకొని మోసం చేసిన వరుడుపై పోలీసులకు ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పెళ్లిరోజుకి ఒకరోజు ముందే మరో అమ్మాయిని వరుడు పెళ్లి చేసుకున్న సంఘటన హుజురాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కుంట శ్రీనివాస్ రెడ్డి కనిష్ట కుమారుడు మధుకర్ రెడ్డితో హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ఓ వధువుతో వివాహం నిశ్చయమైంది. దీనికి గాను 40 లక్షల విలువైన భూమి, 10 తులాల బంగారం, ఆరు లక్షల నగదు ఇవ్వాలని నిశ్చయించుకుని వరపూజ సైతం పూర్తి చేసుకుని ఈ నెల 16 హుజురాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో వివాహం జరపడానికి నిశ్చయించుకున్నారు. కాగా ఇరు వర్గాలు పెళ్లి పత్రికలు కూడా పంచుకున్నారు. హఠాత్తుగా బుధవారం రాత్రి వరుడు మధుకర్ రెడ్డి హైదరాబాద్ లో మరొక అమ్మాయిని వివాహం చేసుకొని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో ఒక్కసారిగా అమ్మాయి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మరో రోజు అయితే పెళ్లి జరుగుతుందనుకున్న సమయంలో వరుడు తమ అమ్మాయిని మోసం చేసి మరొక అమ్మాయితో వివాహం చేసుకోవడం పట్ల తీవ్ర ఆందోళనకు గురైన వధువు కుటుంబ సభ్యులు వరుడి కుటుంబ సభ్యుల ముందు ఆందోళన చేశారు. రేపు పెళ్లి అనగా ఇంకొకరితో పెళ్లి చేసుకోవడం ఎంత వరకు సమంజసం, ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేయడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై వధువు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా మరో రోజు పెళ్లి ఉందనగా మరొక అమ్మాయిని వివాహం చేసుకొని పెళ్లి నిశ్చయమైన అమ్మాయి జీవితాన్ని నాశనం చేయడం అబ్బాయి తీరు సరికాదని పలువురు అంటున్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు పంపిణీ చేయాలి

### -- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని, అందులో నిర్లక్ష్యం తగదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గంట పాటు హుజురాబాద్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ర్యాలీ వద్దకు వచ్చి తహాశీల్దార్ కనకయ్య సిపిఐ నాయకులు నుంచి వినతి పత్రం స్వీకరించారు. నెల రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి లు మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గత ప్రభుత్వం పంపిణి చేయకపోగా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని



ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ కు పలుమార్లు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంచాలని ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన, నిరాశ్రయులైన పేదలకు హుజురాబాద్ పట్టణంలో నిర్మించిన 570 ఇళ్లను తక్షణమే పంపిణి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు చక్రాల వాహనాలు ఉంటే అనర్హులుగా ప్రకటించడం శోచనీయమని అన్నారు. నెల రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు పంచని యెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్, బోయిన అశోక్, పైడిపల్లి రాజు, పంజాల శ్రీనివాస్, మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు మల్లక్క, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామరపు వెంకటేష్, మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి గరిగే శారద, హుజురాబాద్ మండల కార్యదర్శి గోవిందుల రవి, పట్టణ కార్యదర్శి గరిగె రాములు, కేశబోయిన రాము, లంకదసరి కళ్యాణ్, అనిశెట్టి చంద్రయ్య, పట్టణ నాయకులు బొడ్డు రాజు, లక్ష్మి, స్వప్న, రమ, దుర్గం మమత, దుర్గం తిరుమల, లక్ష్మి, సునిత, అనిత, చదల్ల లక్ష్మి, దాసరి లక్ష్మి, పులి మల్లమ్మ, రేపల్లి కోమల, మంజుల, రజిత, భారతి, గిరిజ, యాదమ్మ, రాధ, స్వరూప, దాసరి విజయ, కనకలక్ష్మి, దాసరి లావణ్య, రమ, శారద, దుంగట్టు యాదయ్య, కొమురమ్మ, రాజేందర్, దాసరి రాజేష్, రాజేందర్, పొత్తుల రాజు, లావణ్య, రమ్య, హన్మియ, గరిగే చంద్రకళ, కొలుగురి లక్ష్మి, మమత, మోరె పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట సిఐగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ గౌడ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ నూతన సిఐగా సుధగాని రామకృష్ణ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ వరంగంటి రవి బదిలీపై హైదరాబాద్ మల్టీ జోన్ 1 కు బదిలీ కాగా హైదరాబాద్ మల్టీ జోన్ 1లో బాధ్యతలు నిర్వహించిన రామకృష్ణ గౌడ్ జమ్మికుంట టౌన్ సిఐ గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా తనను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ – అనూష ల వివాహ వేడుకలు జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్స్ లో శుక్రవారం జరగగా



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాల రాజు, పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

**-- మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుని పరామర్శించిన ప్రణవ్...**

ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలోని రజిత నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పెద్ది కుమార్, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి, తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యోదయ, శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు యేబుసి రామస్వామి అకాల మరణం తర్వాత మార్పు చెందిన యజమాన్యం శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థకు వత్తాసు పలుకుతూ ఇంటిగ్రేట్ కావడం జరిగిందని ప్రచారం చేస్తూ ఓడింగ్ పెడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాబట్టి జమ్మికుంటలో శ్రీ చైతన్య, విద్యోదయ పాఠశాల ఉన్నదా లేదా తెలియజేయగలరని, లేనిచో విద్యోదయ పాఠశాల పైన, శ్రీ చైతన్య పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఎంఈఓ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భగా గట్టు సాయిరాం మాట్లాడుతూ జమ్మికుంటలో కార్పొరేట్ విద్యాసంస్థలకు గాని విద్యావ్యవస్థకు గాని ఆస్కారం లేదని, అద్భుతమైన విద్యను జమ్మికుంటలోని వివిధ పాఠశాలలు అందిస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో జమ్మికుంటలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ జోక్యాలు చేస్తే సహించే ప్రసక్తి లేదని తెలిపారు. అట్టి కార్పొరేట్ విద్యావ్యవస్థకు వత్తాసు పలికే యాజమాన్యాలు, ప్రజా ప్రతినిధులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థల పైన విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని, పాఠశాలలను జమ్మికుంట నుంచి తరిమికొట్టాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## రూరల్ ఎక్సైజ్ దాడులుగుడుంబా పట్టివేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలంలోని చింతకుంట (శాంతినగర్), గ్రామంలో కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ పోలీసులు ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లోఇస్లావత్ సావిత్రి వద్ద ఆరు (06) లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.ఆనంతరం కొత్తపల్లి మండల తహసీల్దార్ వద్ద ఒక సంవత్సరం వరకు లక్ష రూపాయలకు బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా,కలిగి ఉన్నా,రవాణా చేసినా కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ఈ దాడులలో కానిస్టేబుళ్లు స్వప్న, శ్రీలత పాల్గన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి........మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను యువత దూరంగా ఉండాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. "మత్తు వదలరా మిత్రమా" అనే శీర్షికతో యువతకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మత్తుపదార్థాలను వాడకం వల్ల బంగారు భవిష్యత్తును కొందరు యువకులు నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తును తీర్చుదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంటుందని, ఇప్పటికైనా యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా సన్మార్గం ఎంచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, తద్వారా తల్లిదండ్రుల కోరికలను సాకారం చేసిన వారవుతారన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలు దేహ దారుఢ్యానికి మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్రీడా స్ఫూర్తిని కలిగింపజేయడమే కాకుండా క్రమశిక్షణ, నియమశీలత వంటి మంచి లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంపై సమాజంలో అవగాహన పెంచడమే కాకుండా యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహణకు పూనుకోవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ మొదటి బహుమతి గా 33,333 రూపాయలు, రెండవ బహుమతి గా 22,222 రూపాయలు నగదు అందజేస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ టోర్నమెంట్ ను ఈనెల 20న ఎల్ ఎం డి లోని జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తొర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తాంజనేయ ఆలయంలో స్వాములకు భోజనవసతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

మాలదారుల బిక్ష 16వ రోజుకు చేరింది. కరీంనగరంలోని కురమవాడ బాల భక్తాంజనేయ ఆలయంలో ప్రతిరోజూ స్వాములకు బోజన వసతి కల్పిస్తున్నారు. ఆలయ ఆవరణలో శుక్రవారం డి సంపత్ ఆధ్వర్యంలో దీక్షాపరులకు బాదం బపాలతోపాటు పండ్లు అందజేశారు. మద్యాహ్నం చేపట్టిన అన్నప్రసాదా వితరణకు యముండ్ల మల్లేశంరజిత దంపతులు, కూతురు హారిక, కుమారులు హరికృష్ణ, విష్ణువర్ధన్, విష్ణు గ్రానైట్స్ అండ్ మార్బుల్ వారు అన్నదాతగా వ్యవహరించారు. నేతి గుంట మనోజ్ -సాహితీ దంపతులు స్వీట్లు అందజేశారు. పెద్ద హనుమాన్ జయంతి వరకూ కూరగాయల దాతగా మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. దాతలందరిపై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని.. డి సంపత్ అన్నారు. వారి సహాయ సహకారాలతో ప్రతిరోజూ బిక్షా కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని చెప్పారు. ప్రతిరోజూ 80 నుండి 100 మంది స్వాములు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చింతల రమేష్, హనుమాన్ స్వాములు జాతర కొండ శ్రీనివాస్, కచ్చు రవికుమార్, కుంట రవి, వెంగళ శ్రీనివాస్, జి భాను, పెద్ది గట్టయ్య, అన్నం శ్రీనివాస్, మడ్లపల్లి మల్లేశం, సతీష్, దాసరి భూమ్ రావు, మహిళా సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



## విత్తన, ఎరువుల డీలర్లతో వ్యవసాయ శాఖ సమావేశం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

శుక్రవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక చిగురుమామిడి నందు మండలం లో ఉన్న విత్తన, పురుగు మందులు, ఎరువుల డీలర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీధర్ ఏడి ఏ, మానకొండూర్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వాన కాలమునకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, గడ్డి మందులు, రసాయనిక ఎరువులైనటువంటి యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులను సరిపడా స్టాక్స్ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు మాట్లాడుతు అన్ని సరుకులకు సంబంధించి కంపెనీ నుంచి బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నందు పొందుపరచాలన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులు, గడ్డి మందులు అవసరం మేరకే జాగ్రత్తగా విక్రయించాలని హెచ్చరించారు. రైతులకు విధిగా కొనుగోలు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అంతే కాకుండా కాలం చెల్లిన ఎరువులను, పురుగు మందులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని, అలాగే రైతులు కచ్చితంగా లైసెన్స్ కల్గిన డీలర్స్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి, తప్పనిసరిగా బిల్లు తీసుకొని పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. విత్తన రకాలను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా కంపెనీ తో ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## సరస్వతి పుష్కరాలలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్" ప్రారంభోత్సవం -

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంలో "మై నేషన్ ప్రిజన్స్ స్టాల్" ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్ , వరంగల్ కేంద్ర కారాగార అధికారి శ్రీ టి. కలాసాగర్ గారు పాల్గొన్నారు. ఈ స్టాల్లో ఖైదీలు తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి సేకరించిన పుష్పాలను వినియోగించి తయారు చేసిన అగరబత్తులు "వేస్ట్ టు వెల్త్" అనే తెలంగాణ కారాగార శాఖ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతితో తయారు చేసిన సబ్బులు, నేసిన వస్త్రాలు, దుర్రీలు వంటి ఉత్పత్తులు ఖైదీలకు అందిస్తున్న ఉద్యోగపరమైన శిక్షణను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఉత్పత్తుల నాణ్యత మరియు సామాజిక స్ఫూర్తి ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానంతరం, మంత్రులు , అధికారులు పుష్కరాల పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతను వెల్లడించారు. కారాగార శాఖ "మై నేషన్" మరియు "వేస్ట్ టు వెల్త్" వంటి కార్యక్రమాల ద్వారా సంస్కరణ, పర్యావరణ శ్రేయస్సు మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ఖైదీల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో ముందుంటోంది.



# కరీంనగర్ వార్త

## ప్రజలందరినీ చల్లంగా చూడాలి

### - చౌడలమ్మ కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంలోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. కొనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ



చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఫాషా, మార్కెట్ డైరెక్టర్లు బాశెట్టి నాగరజు, అజీం పాషా, వాలియా నాయక్, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానక సత్యం, నాగండ్ల భూమేష్, బందెల సదానందం, దర్ర రవి, యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు.

## ప్రజలందరినీ చల్లంగా చూడాలి

### - చౌడలమ్మ కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంలోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఫాషా, మార్కెట్ డైరెక్టర్లు బాశెట్టి నాగరజు, అజీం పాషా, వాలియా నాయక్, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానక సత్యం, నాగండ్ల భూమేష్, బందెల సదానందం, దర్ర రవి, యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు.

# డెంగ్యూ వ్యాధి నియంత్రణ అవగాహన ర్యాలీ..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. డాక్టర్ రాజేష్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో పట్టణ పురవీదుల గుండా డెంగ్యూ వ్యాధి నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ప్రజలకు డెంగ్యూ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతాయో.. వ్యాధి ప్రబలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ పర్వానుద్దిన్, డాక్టర్ సంధ్యారాణిలు మాట్లాడుతూ ఏడిఎస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటుందని, ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, దోమలను ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా లాంటి జ్వరాలు దోమల వల్ల ప్రబలుతాయని, తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలన్నారు. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. ప్రతి గురువారం, శుక్రవారం డ్రైడేగా నిర్వహించి, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపయోగించని డ్రంబులలో, పూలకుండీలలో, డబ్బాలలో లార్వా ఉంటుందని ఎప్పటికప్పుడు వాటిని శుభ్ర పర్చుకోవాలని, తాజా నీటిని కాచి చల్లార్చి తాగాలన్నారు. నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయన్నారు. శుద్దమైన నీటిని తాగుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కార్తిక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నతపటేల్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ విజయ్‌కుమార్, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్ వైజర్లు రత్నకుమారి, అరుణ, కుసుమకుమారి, ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్, సరళ, వనజ, మంజుల, రజిత, వాణి, సాజిదా, పర్విన్‌లతో పాటు పలువురు అశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా.. సంతోషిమాత ఆలయంలో శ్రీ సచ్చిదానంద మహాస్వామి చేతుల మీదుగా మహాకుంభాభిషేకం..

## ఇంటింటా సంతోషిమాత.. జమ్మికుంట పట్టణమంతా

## సంతోషిమాత నామస్మరణతో.. మారుమ్రోగిన పురవీదులు..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ఆలయాలకు నిలువుగా మారింది. ప్రతినిత్యం, ప్రతి నెల, ప్రతిసంవత్సరం ఏదో ఒక ఆలయంలో దేవాలయాల వార్షికోత్సవాలు, పుష్కర మహోత్సవాలు, ప్రత్యేక పవిత్ర మహోత్సవాలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే గత మూడు రోజులుగా పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ ఆలయ సముదాయంలో శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద మహాస్వామి చేతుల మీదుగా శ్రీ సంతోషిమాత దేవాలయ పుష్కర మహోత్సవం సందర్భంగా మహాకుంభాభిషేక కార్యక్రమాలు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆశేశంగా పట్టణ, పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన అమ్మవారి భక్తుల సమక్షంలో మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా జరిగింది. తెల్లవారుజామున నుండి ఆలయంలో స్థాపిత దేవత పూజలు, మూల మంత్ర హోమంలు, జయాదులు, బలిప్రదానం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి, విశిష్ట అతిథులుగా హైద్రాబాద్ నుండి వచ్చిన బ్రహ్మశ్రీ గంగధార కేధరనాథ్ శర్మ ఘణపాఠి, బ్రహ్మశ్రీ గుడి చంద్రశేఖర్ శర్మల ఆధ్వర్యంలో సచ్చిదానంద స్వాముల చేతుల మీదుగా మహాకుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద రాజు, కార్యవర్గ సభ్యులు ఆకినపల్లి మురళి, అయిత మహేష్, యాద సతీష్‌ల ఆధ్వర్యంలో సకల సదుపాయలు భక్తుల అందే విధంగా ఏర్పాట్లు జరిగాయి. 108 కళశాలకు పూజలు నిర్వహించిన అనంతరం పట్టణానికి చెందిన ప్రముఖులు కలశాలను ఒక్కొక్కటిగా ఆలయ గోపుర శిఖరంపైకి శిరస్సున ఎత్తుకుని పైకి వెళ్లి వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య మహాకుంభాభిషేక మహోత్సవం అంగరంగం వైభవంగా నాలుగు గంటల పాటు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రే శ్రీ సంతోషిమాత ఆలయంలోని ఉత్సవమూర్తిని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దిన రథంపై ప్రతిష్టించి, కొలటాల మధ్య వాయిద్యాల మధ్యన పట్టణంలో ఘనంగా ఊరేగింపు జరిపారు. అమ్మవారి రాకకోసం పట్టణ వాసులు గడప గడపకు మంగళహారతులతో ఆ తల్లి సంతోషిమాతకు స్వాగతం పలికారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రేవూరి వసంత్ శర్మ, బ్రహ్మశ్రీ రేవూరి రతన్ శర్మ, బ్రహ్మశ్రీ మండలేముల కపర్తి శర్మ, బ్రహ్మశ్రీ ఎలుబాక వరప్రసాద్ శర్మ, బ్రహ్మశ్రీ మండలేముల దుర్గప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో కుంభాభిషేకాలు మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కుంభాభిషేక మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ పాలకవర్గం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు బచ్చు వీరలింగం, గర్రెపెల్లి రాజమూళి, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ముక్కా నారయణ, అయిత విజయ్‌కుమార్ గురుస్వామి, ఒల్లాల మల్లికార్జున్, అయిత్ యుగేందర్, జయభారతి ప్రతాప్‌రెడ్డి, అశోక్ గురుస్వామిలతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ధార్మిక సంపదకు.. జమ్మికుంట పట్టణం నెలవు..

## శ్రీ మఠాపీఠధాశ్వరుడు.. సచ్చిదానంద సరస్వతి మహాస్వామి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ఈ సృష్టిలోని సంపద అంత దైవికం. ఆధ్యాత్మిక సంపదకు నాటి నుండి నేటి వరకు జమ్మికుంట పట్టణం నెలవుగా మారింది. గడిచిన 30 సంవత్సరాలలో పట్టణంలోని ఆర్యవైశ్యులు, ఇతర వ్యాపార, వాణిజ్య వర్గాలు భక్త మహాశయులు సకల జనుల సహాకారంతో ఆలయాల నిర్మాణం ప్రతియేట ఇంతింతై వటుండింతై అన్నట్టుగా ముక్కోటి దేవతల ఆలయాలకు జమ్మికుంట పట్టణం పుట్టినిల్లుగా మారడం హర్షించదగ్గ విషయమని శ్రీ మఠాధిశ్వరుడు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అన్నారు. అటు పురాణాలలో కానీ, ఇటు దేవి భాగవతంలో గానీ, అధ్యాత్మికత కార్యక్రమాలకు వైశ్య కుటుంబాలు ముందు వరుసలో ఉండడం అభినందనీయమన్నారు. పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ గీతామందిరం, ఇప్పటి శ్రీ సంతోషిమాత ఆలయం ఈ ప్రాంత భక్త జనుల ధార్మిక భావాలకు నిలువెత్తు దర్పణమని శ్రీశ్రీశ్రీ సచ్చిదానందం మహాస్వామి కొనియాడారు. ఈ ప్రాంతంలో ముక్కోటి దేవతలకు, నిత్య దూప, దీప, నైవేద్యం, సకల ఆరాధనలు నిత్యం జరుగుతుండడం వల్లనే ఈ ప్రాంతం రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా విరాజిల్లుతుందని సచ్చిదానందం సరస్వతి స్వామి అన్నారు. ఆలయాలు నిర్మాణాలు, ఈ ఆధునిక సమాజంలో శరవేగంగా జరిగిపోతున్నాయని, ఆ తదుపరి ఆలయాల నిత్య దూప, దీప నిర్వహణ జటిల సమస్యగా మారిందని, ముందు దైవ సంకల్ప స్థిత ప్రజ్ఞతతో సంకల్పబలంతో ఆలయాలకు శాశ్వత నిధి ఏర్పాటు చేసుకోవాలని శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద మహాస్వామి సూచించారు. జమ్మికుంట ప్రాంత భక్తజనుల పిలుపు మేరకు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఏ యుగంలోనైన దైవ నామస్మరణ సర్వకాల సర్వ వ్యవస్థల యందు ఈ జగత్‌కు సుఖ శాంతులను ప్రసాదిస్తుందని దైవాన్ని ఎప్పుడు విస్మరించరాదని, స్వామి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి భక్తకోటి పిలుపునిచ్చారు. ఆయన రాకతో జమ్మికుంట పట్టణ పరసర ప్రాంతాల అధ్యాత్మిక గురువులు, ఆలయాల కమిటీల చైర్మన్లు స్వామివారిని ప్రత్యేకంగా కలుసుకుని ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.



# హుజూరాబాద వార్త



# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*


శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో వైద్య, ఆరోగ్య శాఖ మున్సిపాలిటి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ డెంగ్యూ దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాళీ టైర్లను, కొబ్బరి బొండాలను ఉంచరాదని, వాటిలో నిలువ ఉండడం వల్ల దోమలు చేరి గుడ్లు పెడతాయని అన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమల వ్యాప్తి పెరగదని అన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ మధు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సత్యం, రాజు, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి గూడూరు లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం, శ్రీ అభయాంజనేయస్వామి నవగ్రహ ధ్వజస్తంభ, స్థిర యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు, నేటి నుండి మూడు రోజులపాటు జరుగుతాయి. నేడు స్వామివారి ఊరేగింపు ప్రారంభమవుతుంది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నేడు, రేపు రెండు రోజులు హోమం జరుగుతుంది. రెండవ ఆదివారం ధాన్యాధివాసం ఉంటుంది. మూడు రోజుల పాటు వేద పండితులు మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్టాపన, ప్రతిష్టాచార్యులు వీరశైవ ఆగమ పండితులు పురోహిత రత్న భిరుదాంకితులు మఠం విజయ్ కుమార్ స్వామి, గిరిమఠం సంపత్ కుమార్ స్వామి లచే జరుగుతుంది. అనంతరం అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. రాత్రి అష్టదిగ్బంధం, అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించబడునని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటి తెలిపారు.




# మద్దతు ధరపై చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార:



యాసంగి సీజన్‌లో రైతులు పండిరచిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్‌లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండిరచిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు



జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహాకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఊరుకునేది లేదు

తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడుగు కృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో పేదల ఇండ్లను ప్రభుత్వం అన్యాయంగా కూల్చుతుందని ఎంపీ ఈటెల రాజేందర్ పేదల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడుగు కృష్ణ తీవ్రంగా ఖండిరచారు. మరోసారి వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గానీ ప్రభుత్వాన్ని గానీ పేదల పక్షాన ప్రజా సమస్యలను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు, ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారని, ప్రభుత్వంలో ఉన్న వారు ప్రభుత్వ పార్టీ నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని, అలా కాకుండా మమ్మల్ని ఎవరూ ప్రశ్నించవద్దు అనే విధంగా ఉద్యమకారుడు, పేద ప్రజల ఆశా పెన్నిధి ఎంపీ ఈటెల రాజేందర్ పేద ప్రజల పక్షాన మాట్లాడితే వ్యక్తిగత దూషణలతోపాటు కులం పేరు తీసి ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిపక్షాలను, ప్రజలను భాగస్వామ్యులు చేయాలి కానీ ప్రశ్నించే వారిపై వ్యక్తిగతంగా దాడులకు దిగడం సరికాదని అన్నారు. ముదిరాజ్ కులానికి రాష్ట్రంలో సముచిత న్యాయం జరగకుండా అడ్డుకుంటున్న బడా కులస్తులు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే ఈటెల రాజేందర్ సంగతి చూస్తామని రౌడీలా మాట్లాడడం ఆయన స్థాయికి తగదని, అలాంటి పరిస్థితి వస్తే ముదిరాజులు ఏకమైతే నీవు ఎక్కడ ఉంటావో గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ముదిరాజు లోకానికి, ఎంపీ ఈటల రాజేందర్‌కి బేషరతుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను, పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్, అప్ప రాజు ప్రభాకర్ ముదిరాజ్, గైక్వాడి రజనీకాంత్ ముదిరాజ్, బొజ్జ రాజనర్సు ముదిరాజ్, పిల్లి సంపత్ ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, గొడుగు రవికుమార్ ముదిరాజ్, కన్నెబోయిన మహేందర్ ముదిరాజ్, తాళ్ల శ్యామ్ ముదిరాజ్, మంద రాజేష్ ముదిరాజ్, సుద్దాల సాయి చరణ్ ముదిరాజ్, మబ్బు వంశీ ముదిరాజ్, నీలం కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించాలి

సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 18న గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టనున్న మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించాలని ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. జాబ్ మేళా నిర్వహణ సంబంధించి ఏర్పాట్లపై సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో జిఎం శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జాబ్ మేళా నిర్వహించేందుకు చేపట్టాల్సిన పనుల గురించి, ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షించారు. అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి, ఎక్కడ కూడా ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటీ ౩బెద్య, ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు, చిలక శ్రీనివాస్, ఆంజనేయులు, కర్ణ, ఆంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్, వరప్రసాద్, రవీందర్ రెడ్డి, డెనిల్ కుమార్, వీరారెడ్డి, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అశోక్ రావు, శ్రీహర్ష తదితరులున్నారు.

## జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దాపూర్,జూలపల్లి గ్రామాలతో పాటు వాడ్కాపూర్,తేలుకుంట,వెంకట్రావుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరముల, సంబంధిత గ్రామాలలో డెంగ్యు నిర్మూలన పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఫ్రైడే డ్రై డే నిర్వహించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వలు లేకుండా శుభ్రంగా చూసుకోవాలని,దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని డెంగ్యు, మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు దోమల నియంత్రణ మార్గాలు పాటించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్ల తో పాటు ఆయా గ్రామాల ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్మ్‌డ్ విభాగంలో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్‌లుగా, హెడ్ కానిస్టేబుల్‌లకు ఎఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి, ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అందుబాటులో విత్తనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలంలో 50శాతం సబ్సిడీపై జనుము పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. 40 కిలోల జనుము బస్తా 2.20 ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. 40 కిలోల జనుము బస్తా పూర్తి ధర 5020 రూపాయలు కాగా సబ్సిడీ పోను రైతు 2510 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. బ్రహ్మణపల్లి, గోలివాడ, అంతర్గాం, మూర్మూర్, ఎల్లంపల్లి, రాయదండి, లింగాపూర్ శివారులో భూమి కలిగి ఉన్న రైతులు బ్రహ్మణపల్లి రైతు వేదికలో ఎఇఓ వద్ద పర్మిట్ తీసుకొని డిసిఎంఎస్ అంతర్గాంలో బస్తాలు తీసుకోవాలని, ఎక్లాస్‌పూర్, ఆకెనపల్లి, సోమనపల్లి, పొట్యాల, మద్దిర్యాల, కుందనపల్లి శివారులో భూమి కలిగి ఉన్న రైతులు సోమనపల్లి రైతు వేదికలో ఎఇఓ వద్ద పర్మిట్ తీసుకొని, డిసిఎంఎస్ పొట్యాలలో బస్తాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్, పట్టాపాస్ పుస్తకం కాపీలత ఆయా రైతు వేదికల్లో ఎఇఓలను సంప్రదించాలని సూచించారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్ , ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ డాక్టర్ శ్రీనివాస్ డెంగ్యూ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీటి గుంటలు ఇంటిముందు నిల్వ ఉండరాదని, కొబ్బరి బోండాలు, నీటి నిల్వలు ఉండరాదని, చెత్తచెదారం ఉండకూడదని ఇంటి ముందు శుభ్రత పాటించాలని సూచించారు. డెంగ్యూ దోమ కుట్టకుండా పలు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతి, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్ వినీత్, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ఏపిఎం కనుకయ్య, ఏఎన్ఎం సరోజన, ఆశా కార్యకర్తలు శారద, సరోజన, భూలక్ష్మి, మోనిక, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

## పోతారంలో రైతు ముంగిట శాస్త్రజ్ఞులు

మల్యాల, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలాసపు చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రజ్ఞులచే శుక్రవారం మండలంలోని పోతారంలో పలు రకాల పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా శాస్త్రవేత్త రజినీకాంత్ మాట్లాడుతూ, రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల తోపాటు వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచో రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడ వచ్చని వివరించారు,డా. ఎన్ సాయినాథ్, మృత్తిక శాస్త్రవేత్త, మాట్లాడుతూ రైతులకు యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ రైతులు వరి కాల్చకుండా నేలలో కాలియదున్నాలని, చీడ పీడల నివారణ కు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు. అదేవిధంగా



వేసవిమొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇ. శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎన్ కారుణ్య కుమార్ , మాజీ ఎంపిటిసి గంగాధర్, సాగర్ రావు, అది రెడ్డి, గంగాధర్,రామారావు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు,

# పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఫోన్ కాల్స్ బెదిరింపులకు భయపడవద్దు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు సూచించారు చొప్పదండి పరిధిలోని పలువురు వ్యక్తులకు కొందరు ఫోన్లు చేసుకుంటూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తక్షణమే చెల్లించాలని క్యూఆర్ కోడ్ను పంపిస్తున్నామని లైసెన్స్ ఫీజులు కట్టకుంటే చర్యలు తప్పవని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కమిషనర్ తెలిపారు దీనిని ఎవరు కూడా నమ్మవద్దని కోరారు వాట్సాప్ నంబర్ 08247649631 నంబర్ నుండి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేస్తూ క్యూఆర్ కోడ్ను పంపుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు అలాంటిది ఏమీ లేదని ట్రూ కాలర్ లో కూడా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం తెలంగాణ అని వస్తుందని దీనిని ఎవరు నమ్మవద్దని ఏమైనా సందేహం ఉంటే తక్షణమే



మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు ట్రేడ్ లైసెన్స్ దారులు ఇతర పన్నులు చెల్లించే వారు కార్యాలయంలోనే సంప్రదించాలని కోరారు ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా పెరుగుతున్నాయని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కోరారు తమ శాఖ నుండి లైసెన్సులు చెల్లించని వారికి నోటీసులను జారీ చేస్తామని తెలిపారు ఈ ఫోన్ కాల్ మాటలు నమ్మవద్దని క్యూఆర్ కోడ్ కు ఎవరు కూడా డబ్బులు స్కాన్ చేయవద్దని కోరారు

# పుస్తే మట్టెలు బహుకరణ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన యాదగిరి తిరుపతి కూతురు వివాహానికి కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారు పుస్తే మట్టెలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,బిసియు భూపాలపట్నం ఇంచార్జ్ రమేష్,గ్రామ అధ్యక్షులు యాదగిరి భూమయ్య,సూపర్వైజర్ రాజ్ కుమార్,ఎంపీఐ కార్యదర్శి చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ తొంటి బుచ్చయ్య,రాజేశం,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండ వినోదన్న



ఓదెల ప్రభాతవార్త.

నియోజకవర్గం లోని నిరుపేదలకు అవసరం వచ్చిందంటే చాలు విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు వినోదన్న పెద్దన్న గా వ్యవహరిస్తున్నారు ఓదెల మండలం లోని గూడెం గ్రామానికి చెందిన తిప్పారపు సరళ కూతురు రాజేశ్వరి వివాహం ఉండటం తో విజ్జన్న యువసేన ఆధ్వర్యంలో 100 కిలోల బియ్యం పంపిణి చేసారు ఈ సందర్బంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న పై అభిమానం తో నియోజకవర్గం వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేంధుకు సిద్ధం గా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్, కర్ర శ్రీధర్, కంకర కుమారస్వామి, ఉప్పుల ప్రశాంత్, తిప్పారపు అభిలాష్, చేల్పూరి ఐలయ్య, ప్రశాంత్, మణి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దేవరుప్పుల కాంగ్రెస్‌లో వర్గపోరు..!

## - ముఖ్యనేతలకు తలనొప్పిగా మారిన వర్గపోరు..!!

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోతున్నట్లు కనిపిస్తుంది. జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రం లోని ఓ వేడుకల మందిరంలో ఇటీవల పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్య నాయకులు వర్గాలుగా చీలిపోయి కాసేపు గందరగోళం సృష్టించారు. కుర్చీలతో ఘర్షణకు పాల్పడేలా ప్రేరేపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఇద్దరు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అటు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కి పలువురు నేతలు వ్యతిరేకంగా వర్గాలను సృష్టించుకుంటున్నారు. గతంలో పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి శ్రీరామ్‌కు పార్టీ పగ్గాలు అప్పగించారు. అప్పట్లో ఈ అంశం పెద్ద దుమారమే చెలరేగింది. పంచాయతీ ఏకంగా గాంధీ భవన్ వరకు వెళ్లింది. అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయినా ఆయన మాత్రం మరల పార్టీలోని కొనసాగుతున్నారు. ఆయనతోపాటు ఈ మధ్యన మరికొందరు వర్గాలుగా చీలిపోయి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశాలు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నాయి. అటు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఏకంగా మీడియాకు ఓ ఆడియో రిలీజ్ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి

నర్సింహులపేట.,మే 15,ప్రభాత వార్త.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు పక్కియను వేగవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు ఎనగండ్ల సోమిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు కల్పించడంలో కొనుగోలు నిర్వాహకులు పూర్తిగా వైఫల్యం చెందారని రైతులు దాన్యం పోసుకొని నెలరోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు కూడా కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు వరికుప్పలు తడిసి ముద్దయని ఇప్పటికైనా ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాము వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# చెరువులో బావి తవ్వకం పై గంగ పుత్రుల ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని లంబడి పల్లి పరిధిలోని కొంపల్లి పెద్ద చెరువులో మల్యాల కు చెందిన కనకరాజు అనే వ్యక్తి అక్రమంగా బావి తవ్వి దానికి కరెంటు మోటారు ఏర్పాటు చేశాడని లంబాడి పల్లి గంగపుత్రుల సంఘం నాయకులు శుక్రవారం మల్యాల తహసిల్దార్, ఇరిగేషన్ అధికారి కి ఫిర్యాదు చేశారు, బావి తోడవద్దని కోరినప్పటికీ పట్టించుకో కుండా తమపై బెదిరింపులకు గురి చేస్తున్నాడని వారు ఈ సందర్భంగా అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు, చెరువులో బావి తవ్వినందున చేపలకు తీవ్ర నష్టం కలుగుతుందని, చెరువు పై ఆధారపడి ఉన్న 150 కుటుంబాలు ఉపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా చెరువులో బావులు తప్పకుండా , అక్రమంగా మొరం నింపకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు, కార్యక్రమంలో స్థానిక నాయకులు మిల్కూరి మల్లారెడ్డి, మండల గంగపుత్ర సంఘం అధ్యక్షులు రు త్త కిష న్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు ఇటిక్యాల రాజయ్య ఉప అధ్యక్షులు బండారి నరసయ్య కార్యదర్శి జగిత్యాల గంగారాజ న్న తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు,

# డెంగ్యూ నివారణ పై అవగాహన ర్యాలీ



చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని పురవీధుల గుండా ఈ ర్యాలీ కొనసాగింది డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను చర్యలను ప్రజలకు వివరించారు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు నీరు నిలువ ఉండకుండా తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సురేందర్ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సూపర్వైజర్ సయ్యద్ జాకీర్ హుస్సే న్ హెడ్ నర్స్ మార్త స్టాఫ్ నర్స్ సుమలత ఏఎన్ఎం అంజమ్మ పలువురు ఆశ వర్కర్లు ఎం ఎల్ హెచ్ పిసమత తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ కమిటీ సమావేశాలు

ప్రభాతవార్త ఎలిగేడు



విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్ర వారం ఎలిగేడు ధూళికట్ట సుల్తా న్పూర్ జడ్పిహెచ్ఎన్ పాఠశా లలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించినట్లు ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్రావును తెలిపారు మండల పట్టణ క్లస్టర్ గ్రామాల్లో విద్యా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి డ్రాప్ అవుట్ బడిలో చేర్పించే కార్యక్రమం చేపడతామన్నారు ఐదు సంవత్స రాల నుండి బడికి రాని పిల్లలను అక్షరాస్యులను పాఠశాలల డ్రాప్ అవుట్ కాలేజీ డ్రాప్ అవుట్లను గుర్తించి ప్రత్యేక సమావేశాలు అప్లోడ్ చేస్తామన్నారు ఎవరైనా నిరక్ష ్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు

# మంత్రుల పర్యటన కొసమే హెలిపాడ్ వద్ద వరిధాన్యం కొనుగోలు

**ఒకే రోజు 10 లారీల్లో ధాన్యం తరలించిన అధికారులు.**
**రుద్రంగిలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు.**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో మంత్రుల పర్యటన కొసమే హెలిపాడ్ వద్ద ఉన్న వారిధాన్యంను రాత్రికి రాత్రి కొనుగోలు చేసి 10 లారీల్లోతరలించారని, గ్రామంలో మిగితా కొనుగోలు కేంద్రాలోన్ని మ్యాచర్ వచ్చిన పరిధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, అధికారులనుడిమాండ్ చేశారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగస్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు సందర్శించి మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నేల రోజులు గడుస్తున్న ప్రభుత్వం 50 శాతంకొనుగోల్లు కూడా చేయలేదన్నారు. ప్రతి సీజన్లో రుద్రంగిలో 90 వేల నుండి 1లక్ష క్వింటాల్ల దాన్యం కొనుగోలు చేయడం జరుగిందన్నారు. ఇటీవల కురిసినవర్షానికి మ్యాచర్ వచ్చిన ధాన్యం తడిచి మెలకలు రావడంతో రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. మంత్రుల పర్యటన కొసమే హెలిపాడ్ వద్ద ఉన్నవరిధాన్యంను రాత్రికి రాత్రి అగమేగాల మీదా కొనుగోల్లు చేసి 10 లారీల్లో తరలించారన్నారు. మిగితా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పులు ఎక్కడివి అక్కడేఉన్నాయన్నారు. త్వరలోనే రుతుపవణాలు వస్తుండటంతో రైతులు నష్టపోకుండా మ్యాచర్ వచ్చిన వరిధాన్యం వెంటనే కోనుగోలు చేయాలన్నారు. ప్రతి రోజు10 లారీల్లో ధాన్యం తరలించాలని రైతుల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కంటె రెడ్డి, కొడగంటిశ్యామ్, నాగులపెల్లి రవి, తలారి నర్సయ్య, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, దయ్యాల నారాయణ, మోహన్, గంగాధర్, గంగారెడ్డి, నరేష్, మణిదీప్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

చందుర్తి,మే 16: ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని సనుగుల గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నా భోజనం అందజేస్తారన్నారు, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జువ్వాజి నాగరాజు గౌడ్, శనిగారపు స్వామి, మల్యాల పర్శరాములు, సురేందర్,ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవ గణపతి ఇండస్ట్రీని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని కోనరావుపేట వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన కేశవ గణపతి ఏకో సొల్యూషన్ పెప్స్ ఇండస్ట్రీని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గందు సంజీవ్, వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, బొజ్జ శ్రీనివాస్, లోక జలపతి రెడ్డి, బండి స్వామి, కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, రఘువీర్ సింగ్, తొంటి మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేశవ ఇండస్ట్రీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కార్డు లేని వారు నమోదు చేసుకునేందుకు సంప్రదించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మున్సిపల్‌ఏరియా తాపీ అడ్డ కూలీలుగా, మేస్త్రీలు లేబర్‌కార్డు లేని వారు నమోదు చేసుకోవడానికి తనను సంప్రదించాలని తాపీ భవనం కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దిగో యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు తన నెంబర్9502588291 ఫోన్‌చేయాలని సూచించారు.

## సర్కారు బడిలో సకల సౌకర్యాలు

**నాణ్యమైన విద్య అందిస్తున్నాం ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ**

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం శుక్రవారం విద్యార్థులు మరియు తల్లిదండ్రులచే బడిబాట కార్యక్రమం నిర్వహించి నూతన విద్యార్థులను పాఠశాలలో నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖ్ ప్రభుత్వ పాఠశాలలో అపార అనుభవంగల శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య లభిస్తుందని, అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పాఠశాల మోలిక సదుపాయాలు ,ఉచిత ఏకరూప దుస్తులు, పౌష్టికాహారం మధ్యాహ్నాం భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్ షిప్ సౌకర్యం, విశాలమైన ఆట స్థలం, పోటీ పరీక్షలకు విద్యార్థులకు మార్గదర్శకం చేయడం, ఎలాంటి ఒత్తిడి లేని విద్యతో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో భాగంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా తోడ్పడాలని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఇటీవల గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దుర్సేటి లక్ష్మీనారాయణ మరియు తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికిన కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

# వేములవాడ వార్త

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు


చందుర్తి మే 16, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రం మీదుగా రుద్రంగి మండల కేంద్రానికి వెళుతున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం చందుర్తిలో ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఇందూరి మధు, నాగుల శంకర్ నాయకులు భీమరాజు కనకరాజు, ధర్మపురి శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో నాయకులు నీరటి ప్రసాద్, ఆదిత్య రెడ్డి, బూరం అరుణ్ కుమార్, శంకర్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

## మొక్కజోన్నలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ గిరిజన కులాల ఉపప్రణాళికరైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కజోన్నలో మేలైన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఉషారాణి శుక్రవారం రైతులకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఉషారాణి మాట్లాడుతూ మొక్కజొన్నలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడి సాధించాలనిసూచించారు. మొక్కజొన్న పంట ప్రాముఖ్యతని వివరిస్తూ అధిక విస్తీర్ణంలో సాగు చేయాలని సూచించారు. 50 మంది రైతులకు టర్పలిన్ కవర్లను పంపిణీచేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా యూరియా ఉపయోగం, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల ఎరువు వాడటం, భూసార పరీక్షలు, చీడపురుగుల నివారణ, విత్తనాలు, ఎరువులు, రసాయన మందుల కొనుగోలు, పంట బీమా వంటి పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల డీన్ కేబీ సునిత దేవి, శాస్త్రవేత్తలు మధుకర్, శ్రావణి, రమేష్, హిందూజ, ఏడీఏ రామారావు, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, వెంకటేష్, ఆయిల్ ఫామ్ కంపెని మేనేజర్ ప్రేమ్లతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఎఐటియుసిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎస్అండ్‌పి సిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఎఐటియుసిలో చేరారు. వీరికి ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఎస్అండ్‌పి సి డిపార్ట్మెంట్‌కార్యదర్శి రెడ్డి వెంకట స్వామి, ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్‌ఆర్జీ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్‌లు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆర్జీ 1 ఎస్అండ్‌పి సి ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎం.ఎ.గౌస్, ముఖ్య సలహాదారుగా రెడ్డి వెంకట స్వామి, కార్యదర్శిగా బి.శశికిరణ్, సహాయ కార్యదర్శిగా ఎం.మల్లేష్, ఆర్గనైజింగ్‌కార్యదర్శులుగా ఎం.నవీన్, కే.అరవింద్, షిఫ్ట్‌ఇన్‌చార్జీలుగా ఎం.పవన్‌కళ్యాణ్, జే.దినేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, ఎవిఎస్‌ప్రకాశ్, ఆర్.లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవదు

పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బక్రీద్‌పండగ నేపథ్యంలో కబేలా శాలల నిర్వహకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ హెచ్చరించారు. కబేలా శాలల నిర్వహకులకు శుక్రవారం ఎసిపి జి.కృష్ణ తగు సూచనలు చేశారు. పశు వైద్య అధికారి అనుమతించిన వాటినే కబేలాలకు తరలించాలని సూచించారు. పశువులను తరలించే క్రమంలో అనుమతి మేరకు వెహికిల్స్‌లో తరలించాలని సూచించారు. కబేలాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చుట్టూ పక్కల వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ జె.లక్ష్మణ్‌రావు తదితరులున్నారు.

# రిక్షా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇన్‌ఛార్జి కమీషనర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్‌కార్పొరేషన్‌లో పని చేస్తున్న రిక్షా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమీషనర్‌అరుణశ్రీకి ఎఐటియుసి అనుబంధ మున్సిపల్‌వర్కర్స్ అండ్‌ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌యూనియన్, నగర సమితి కార్యదర్శి ఎం.ఎ.గౌస్, ఫైట్‌ఫర్‌బెటర్‌సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్‌లు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్‌కార్పొరేషన్లో 50డివిజన్లకు 50ట్రాలీలు ఉన్నాయని, 50డివిజన్లలో ఇంటింటికి తడి చెత్త, పొడి చెత్త సేకరించి ట్రాలీలలో వేసుకుని డంపు యార్డుకు తీసుకవెళ్లే కార్మికులను, ఈ మధ్యకాలంలో డివిజన్లో లోని చెత్త ఎత్తడం, వార్డులు ఊడ్చడం చేయాలని కార్పొరేషన్‌అధికారులు చెబుతున్నారని, కానీ అధికారులు చెప్పిన విధంగా రిక్షా కార్మికులు పనిచేయగలరని, గతంలో 50 డివిజన్లకు 202మంది కలిగి ఉన్నారని, ఇప్పుడు 136 మంది ఉన్నారని, దీని వలన అధికారులు చెప్పిన విధంగా పనులు చేయలేకపోతున్నారని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో రిక్షా కార్మికులను అవుట్‌సోర్సింగ్‌కార్మికులుగా మార్పిడి చేస్తే అధికారులు చెప్పిన విధంగా ట్రాలీలో చెత్త వేయడం, ఇంటింటికి తడి, పొడి చెత్త సేకరించడం, వార్డులు ఊడ్చేవారు తక్కువగా ఉన్నా, ట్రాక్టర్‌పైన కార్మికులు తక్కువగా ఉన్నా వారితో కలిసి పనులు చేయగలరని వారు తెలిపారు. రిక్షా కార్మికులను ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ కోసం నియమించుకుని, అందుకు భిన్నంగా పారిశుధ్య పనులు చేయిస్తున్నారని, వెంటనే ఆ పనిని నిలిపివేసి తడి, పొడి చెత్త సేకరణ కోసం మాత్రమే వారిని నియమించాలని, లేదా పారిశుధ్య పనులు చేయించినచో వారికి కాంట్రాక్టు కార్మికుల వేతనం ఇవ్వాలని, పని ముట్లు, బట్టలు, చెప్పులు, రెయిన్‌కోట్లు, నూనె, బెల్లం, యూనిఫాం, యూనిఫాం కుట్టు కూలీ వెంటనే ఇవ్వడంతో పాటు ఇక ముందు క్రమం తప్పకుండా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రామగుండం కార్పొరేషన్‌లో జనాభా పెరిగి పారిశుధ్య నిర్వహణ ప్రాంతాలు పెరగడం వలన పారిశుధ్య నిర్వహణ కొంత కుంటుపడుతున్నందున నూతన కార్మికులను నియమించాలని, అదేవిధంగా ఆకారణంగా తొలగించిన సూపర్వైజర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు కమీషనర్‌ను కోరారు.

# అరిగోస పడుతున్న అన్నదాత

రైతన్న సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం, యంత్రాంగం

కొనుగోలు సెంటర్లలో కుప్పల తెప్పలుగా ధాన్యం

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్‌రెడ్డి ధ్వజం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతను పట్టించుకోకుండా ప్రభుత్వం అరిగోస పెడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతుల పట్ల కాంగ్రెస్‌నేత వ్యవహరించిన తీరును ఖండిరచారు. కాంగ్రెస్‌ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని మండిపడ్డారు. కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్పాలిన్‌కవర్ల కొరత, హమాలీల కొరత, తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. కొనుగోలు సెంటర్లలో కుప్పల తెప్పలుగా ధాన్యం నిల్వలు ఉన్నాయని అన్నారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాళుకు రూ.20మేర కట్టింగ్‌చేయడాన్ని తప్పుపట్టారు. మరోవైపు గ్రేడిరగ్‌పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్మెంట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. టీ హోటల్లు, పాన్‌డబ్బాలు, గట్ల పంచాయతీలతో కాలం వెళ్ళదీస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్‌రెడ్డి సెటైర్లు వేశారు. అందాలపోటీలపై కాంగ్రెస్‌పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్‌స్పందించి సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్‌రెడ్డి డిమాండ్‌చేశారు. కాంగ్రెస్‌పార్టీ పనితీరుని, పెద్దపల్లి ఎమ్మెల్యే పనితీరుని, జిల్లా అధికారుల పనితీరుని ప్రజలు గమనిస్తున్నారన్న ఆయన సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్‌మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌కట్కూరి సత్యనారాయణ రెడ్డి, గాజె భాస్కర్‌రెడ్డి, కొల్లూరి కుమార్, రేండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల అభ్యున్నతికి కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

గొర్రెల కాపరులకు శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గొల్ల కురుమల అభ్యున్నతికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గ స్థాయిలో గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్‌కళ్యాణ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు గొర్రెల కాపరులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరై ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్‌గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించాల్సిన మెలకువలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు గొర్రెల మెడిసిన్‌కిట్టుతో పాటు గొర్రెల కాపరులకు గొడుగులను ఎమెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్‌అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్, సిఐ ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్‌యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, సుల్తానాబాద్‌మార్కెట్‌కమిటీ చైర్మన్‌మినుపాల ప్రకాష్‌రావు తదితరులున్నారు. చీ

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దళిత సంఘాల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దళిత ప్రజాప్రతినిధి అయిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటోను కాళేశ్వరం పుష్కరాల వద్ద ఫ్లెక్సీలలో ఏర్పాటు చేయకుండా అవమానించారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌విగ్రహం ముందు దళిత సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఫ్లెక్సీలో ఫొటో ఏర్పాటు చేయకుండా అవమానించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపకులు బొంకూరి కైలాసం, అంబేద్కర్‌సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమొగిలి, దళిత సంఘాల నాయకులు చాట్ల అమర జ్యోతి, నెలకంటి కుమార్, బోసెల్లి మహేష్, కండె కరుణాకర్, బొల్లం లచ్చన్న, నక్క శంకర్, పల్లె ప్రశాంత్, పాటకుల మహేష్ తదితరులున్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

అదనపు కలెక్టర్‌డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని అదనపు కలెక్టర్‌డి.వేణు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్‌డి.వేణు పత్రికా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్‌డి.వేణు మాట్లాడుతూ, యాసంగి పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుందని అన్నారు. జిల్లాలో 319 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇప్పటి వరకు 35 వేల 7 మంది రైతుల నుంచి 592 కోట్ల 78 లక్షల విలువ గల 2 లక్షల 56 వేల 810 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేసి , 30 వేల 210 మంది రైతులకు 500 కోట్ల 12 లక్షల రూపాయల చెల్లింపులు పూర్తి చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని తెలిపారు. రైస్‌మిల్లులకు రైతులకు సంబంధం లేకుండా చర్యలు తీసుకున్నామని రైస్‌మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూస్తున్నామని అన్నారు. రవాణా వాహనాలు, హమాలీ కూలీల కొరత రాకుండా జాగ్రత్త వహించామని అదనపు కలెక్టర్‌తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# మండు వేసవిలో నిలువ నీడై....ఏపుగా పెరిగిన చెట్ల నీడన సేద తీరుతున్న వాహనదారులు

గొల్లపల్లి,ప్రభాతవార్త:



అసలేవేసవికాలం..ఎండలు మండి పోతున్నాయ్.పశుపక్షాదులతో పాటు మనుష లు సైతం బయటకు వెళ్లాలంటే అల్లాడిపోతున్నారు. ఇలాంటి సమయం లో గత ప్రభుత్వం హరితహారం లో రోడ్డుకు ఇరు వైపులా నాటిన మొక్కలు నేడు చెట్లై మండుతున్న ఎండలకు వాహనదారులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని ఇది పర్యావరణ పరిరక్షణ మరియు చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తుంది. చెట్లను కాపాడటం ద్వారా మనకు ఆక్సిజన్, నీరు, ఆహారం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి.మొక్కలను పెంచి పెద్ద చేయడం వల్ల చెట్లయి అవి మనకు నీడనిస్తాయని, స్వచ్ఛమైన గాలిని అందజేస్తాయని పెద్దలు అంటుంటారు.ఇంతటి మండు వేసవిలో సైతం గొల్లపల్లి నుండి శ్రీరాములపల్లి వరకు ఏపుగా పెరిగిన చెట్ల నీడ తో వాహనదారులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి.గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల, ధర్మారం ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు.నాటిన మొక్కలు చాలావరకు ఎండిపోగా గొల్లపల్లి, శ్రీరాములపల్లి, చందోలి, రాఘవపట్నం గ్రామపంచాయితీల ప్రత్యేక చొరవ తో నాటిన మొక్కలు ఎండిపోకుండా ప్రతి సంవత్సరం ఎండాకాలం లో నీటిని అందించి కాపాడారు.దాని ఫలితంగా అట్టి మొక్కలు నేడు చెట్లై ఈరోజు వాహనదారులకు ఎండాకాలంలో చల్లటి గాలులతో కూడిన నీడనివ్వడంతో పాటు స్వచ్ఛమైన గాలిని అందజేస్తున్నాయి.గొల్లపల్లి నుండి శ్రీరాములపల్లి వరకు ఏపుగా పెరిగిన చెట్లు ఎండకు అలసిపోయిన వాహనదారులకు నీడనిస్తూ సేద తీర్చుతున్నాయి.చెట్ల నీడన శ్రీరాములపల్లి, గొల్లపలికి చెందిన చిరు వ్యాపారులు,రైతులు సీజనల్ పండ్లు మామిడి, బొప్పాయి,జామ, కూరగాయలు,సోడా వ్యాపారం నిర్వహించ ుకుంటూ ఉపాధి పొందుతున్నారు.

నేను మూడు సంవత్సరాలుగా చెట్టు నీడన



సోడా వ్యాపారం నిర్వహిస్తున్నాను మండు వేసవిలో సైతం ఇక్కడ ఏసీలో కూర్చున్నట్లుగానే ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో చాలా మంది వచ్చి ఇక్కడ సేద తీరుతుంటారు.

జడల సాంబయ్య
సోడా వ్యాపారి గొల్లపల్లి.



రోడ్డు కిరువైపులా పచ్చని చెట్లు ఉండటం వల్లచల్లటి నీడనిస్తు న్నాయిచెట్లవల్ల వాహన దారులు ఎంత దూరం ప్రయాణం చేసిన అలసట రాదు. వాహన దారులు కాసేపు చెట్ల కింద కూర్చుని వెళుతున్నారు.

కొత్తకొండగణేష్
జగిత్యాల ,వాహనదారుడు.

# ధర్మపురి వార్త

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన, రెడ్డి మల్ల రాధా తిరుపతి వారి ఏకైక పుత్రిక ప్రతిభ అన్వేష్ లా వివాహం, రాజారాంపల్లి లోని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు,ఈ వివాహానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, వీరి వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్, మండల నాయకులు, నేతలు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు

ఏవో మహేష్

ఎండపల్లి,ప్రభాతవార్త:



గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. అంతేకాకుండా పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు.అయితే ప్రస్తుతం పంటల సాగు విధానంలో అనేక మార్పులొచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. మిషన్తో హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు.దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలు కాల్చేప్రయత్నం చేస్తున్నారు.

### వ్యవసాయ అధికారి కమల్ల మహేష్

పంట కోసిన తర్వాత వరి కొయ్యలు కాల్చడం వల్ల రైతులకు అధిక నష్టాలు వచ్చే అవకాశముందని,ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని దీని వల్ల వాతావరణం కాలుష్యం మాత్రమే కాకుండా అధిక ఉష్ణోగ్రతలు వల్ల నేలలు భూసారం కోల్పోయి నిస్సారంగా మారతాయి.వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమిలోని పై పొరలలో అధిక ఉష్ణోగ్రతలతో అనేక రకాల పంటికి మేలు చేయు సూక్ష్మ జీవులు నశించి పోతాయి. వరి కొయ్యల్లో ఉండే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు ఆవిరి అయిపోతాయి. ఇలాగే ప్రతి పంట తర్వాత కాల్చడం వల్ల నేల నిర్జీవంగా మారుతుంది, మళ్లీ యథాస్థితికి రావడానికి చాలా సమయం, ఖర్చు అవుతుంది. వరి పంట కోత తర్వాత రైతులు వరి కొయ్యలు కాల్చకుండా కలియ దున్నడంవల్ల సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుంది. దుక్కి దున్నేప్పుడు సూపర్ పాస్ఫేట్ చల్లితే రెండు వారాల్లో కర్ర మురిగుతుంది. భూమికి పోషకాలు అంది డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది.ఖర్చులు ఆదా అవుతాయి.కలియ దున్నితే ఎకరాకు టన్ను ఎరువు తయారవుతుందని సూచించారు.

## విద్యాధికారిణిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి దాడి

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

ధర్మపురి, ప్రభాతవార్త:



విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహిస్తున్న ధర్మపురి ఎంఈఓ సీతాలక్ష్మి తో పాటు మరో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాసెట్టి రమేష్ లపై గడిపల్లి మహేష్ అనే ప్రభుత్వఉపాధ్యాయుడు శుక్రవారం దాడి చేయడంతో సదరు ఎంఈఓ పోలీసులను ఆశ్రయించారు. స్థానిక ఎస్సై ఉదయకుమార్ తెలిపిన ప్రకారం..... ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.సమావేశం ముగిసిన తర్వాత పాఠశాల ఆవరణలో ఎంఈఓ తో పాటు కొందరు ఉపాధ్యాయులు మాట్లాడు కుంటుండగా అదే పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడిపల్లి మహేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎంఈఓ తో పాటు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కాసెట్టి రమేష్ పై దాడి చేశాడు. అలాగే అసభ్యకర పదజాలంతో దూషించాడు. సదరు ఉపాధ్యాయుడు మహేష్ ప్రవర్తన తీరుపై ఎంఈఓ గతంలో విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అట్టి విషయాన్ని మనసులో ఉంచుకొని శుక్రవారం దాడి చేశాడు. దాడి చేసిన అనంతరం ఎంఈఓ ను చంపుతానని బెదిరించాడు. దాంతో ఆమె మహేష్ పై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల దుబాయ్ లో మరణించగా శుక్రవారం నిర్వహించిన రాజేందర్ కర్మ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,అలాగే అనంతరం అదే గ్రామానికి చెందిన ఆరెల్లి రాకేష్ అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి సందర్భంగా ధర్మపురి రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గల గణపతి ఆలయంలో శుక్రవారం అర్చకులు, వేదపండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలను వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ఈ ఓ శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన దుర్గం రాముకు పక్షవాతం, కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో మంచం పట్టాడు. దీంతో రాము భార్య ప్రైవేట్ఆస్పత్రిలో స్వీపర్పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తల్లికి తోడుగా ఉండేందుకు బిటెక్ఫస్ట్ఇయర్చదువుతున్న కూతురు ఆశ్రిత ఉదయం సాయంత్రం రోడ్లపై రాగి జావా విక్రయిస్తోంది. అలాగే టెన్త్పూర్తి చేసిన కొడుకు వంశీకృష్ణ కూడా ఉదయం న్యూస్పేపర్వేస్తూ తల్లికి తోడుగా ఉంటున్నాడు. వీరి దీన స్థితిని తెలుసుకున్న ఎస్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి, ఫైట్ఫర్బెటర్సొసైటీ 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతోపాటు రూ.2,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, ఫైట్ఫర్బెటర్సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, కంది సుజాత, జనగాం రాజేశ్వరీ, లెనిన్, గౌస్, రమేష్ తదితరులున్నారు.

## జాతీయ డెంగ్యు నిర్మూలన దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దాపూర్,జూలపల్లి గ్రామాలతో పాటు వాడ్కాపూర్,తేలుకుంట,వెంకట్రావుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరముల, సంబంధిత గ్రామాలలో డెంగ్యు నిర్మూలన పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఫ్రైడే డ్రై డే నిర్వహించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వలు లేకుండా శుభ్రంగా చూసుకోవాలని,దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని డెంగ్యు, మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు దోమల నియంత్రణ మార్గాలు పాటించాలని కోరడం జరిగింది.

# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

### ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రలో పాల్గొనాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ లో ఈనెల 22న నిర్వహించబోయే "హిందూ ఏక్తా యాత్ర" తెలంగాణలో ఓ సంచలనం కాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. హిందువుల సంఘటిత శక్తి చాటేలా.....దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా.... సంతుష్టీకరణ పేరుతో ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మధ్య విబేధాలు స్రుష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నాయకుల చెంప చెళ్లుమనేలా "హిందూ ఏక్తా యాత్ర"ను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తామన్నారు. "హిందూ ఏక్తా యాత్ర రాజకీయ కార్యక్రమం కానేకాదు. ఇది ఒక పార్టీకి సంబంధించినది కాదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రాలదాకా, మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ దాకా గడప గడప నుండి హిందువులంతా యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులంతా ఇంటింటికీ వెళ్లి ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలిరావాలంటూ ఆహ్వానించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో శుక్రవారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ మండలాల అధ్యక్షులు, ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు, మహిళా మోర్చా నాయకులతో 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, చెన్నమనేని వికాస్ రావు, గుగ్గిళ్ల రమేశ్, ఒదేలు, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందన్నారు. ఇక మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు నడవవన్నారు.ఇప్పుడు జాతీయవాదులను, హిందువులందరినీ ఏకం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు.హిందూ ఏక్తా యాత్ర ద్వారా హిందువులందరికీ సంఘటితం చేసే మహత్తర అవకాశం వచ్చిందన్నారు. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర' ద్వారా ఈ అవకాశం వచ్చిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లండి,హిందూ ఏక్తా యాత్రకు ఆహ్వానించండన్నారు.అసలు ఏక్తా యాత్ర ఉద్దేశమేమిటి? హిందువులంతా ఐక్యంగా ఉండకపోతే ఏం జరిగే ప్రమాదముందో తెలియజేయాలన్నారు. యువతను, మహిళలను, విద్యార్థులను, కుల సంఘాలను, ప్రజా సంఘాలను, వృత్తి సంఘాలను ఏకం చేయాలన్నారు.లక్ష మందికి తగ్గకుండా ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.




# భూభారతి సదస్సుల్లో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం అమల్లో భాగంగా పైలెట్ మండలం సైదాపూర్ లోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలను వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సైదాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామపంచాయతీలో, వెన్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.పరిష్కారానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైదాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై అధికారులు పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా ఉంటుందని తెలిపారు. పూర్తి అవగాహనతో దరఖాస్తుల పరిశీలన, విచారణ, పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సదస్సులో తహసిల్దార్లు కనుకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి ..

### బస్టాండ్ అవుట్ పోస్ట్ ఆకస్మిక తనిఖీలో సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ బస్టాండులోని ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టను సీపీ గౌస్ అలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అవుట్ పోస్టులోని సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.అనంతరం అవుట్ పోస్ట్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన కమీషనర్, బస్టాండ్ ఆవరణలో నిరంతరం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు.



# వెంకటేశ్వర స్వామి రథోత్సవం లో పాల్గొన్న మంత్రి

### ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున ఉదయం జరిగిన రథోత్సవం లో రాష్ట్ర రవాణా, బీసీ



సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం స్వామి వారి రథోత్సవంలో భక్తులతో కలిసి రథాన్ని లాగారు.మంత్రి మాట్లాడుతూ దేవాలయానికి కమిటీ వారి విన్నపం మేరకు కొండపైకి దారి, కళ్యాణ మండపం ఏర్పాటు తదితర కార్యక్రమాలతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆలయ పాలక వర్గం, అర్చకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ మాజీ చైర్మన్లు దేవాలయ సిబ్బంది, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు

### జిల్లా కలెక్టర్!! కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త.

50 శాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి!! బస్టాండ్ వద్ద ఉన్న గోడౌన్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,!! రైతులకు 50శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం 51 సేల్స్ పాయింట్ వద్ద ఆన్ ౖలైన్ ద్వారా!! విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 6 వేల క్వింటాల్లో జీలుగ , 600 క్వింటాళ్ల జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. జీలుగ 30 కేజీల బస్తా పై 7125 రూపాయల, జనుము 40 కేజీల బస్తా పై 6275 రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పంట మార్పిడి లో భాగంగా పచ్చిరొట్ట ఎరువులను పెంచడం సేంద్రియ వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని నేల సారాన్ని పెంపొందించడంలో సహాయ పడతాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, రైతులకు పచ్చి రొట్టె జీలుగు , జనుము విత్తనాలు సబ్సిడీ పై గతం కంటే పెద్ద ఎత్తున ముందస్తుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.!! ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వ్యవసాయ శాస్త్రజ్ఞులు పెద్ద ఎత్తున రైతులకు నేరుగా ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన పంట పండే విధంగా , భూముల సారం కోల్పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై!! శాస్త్రజ్ఞులు గ్రామాలకు పంపే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో రైతులకు భూసారం కోల్పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ ౖచెర్మన్ స్వరూప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధి!!త అధికారులుతదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

- పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే
- ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రామ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారా ఏక రూప దుస్తులను ప్రతి విద్యార్థి కొలతల ప్రకారం మంచి నాణ్యతతో కుట్టించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు డి.దుర్గ ప్రసాద్ అన్నారు శుక్రవారం రోజున జగిత్యాల ధరూర్ గ్రామంలో మథర్ థెరిసా గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ సభ్యురాళ్లు కుడుతున్న ఏకారూప దుస్తుల యూనిట్ ని సందర్శించారు దుస్తుల తయారీ విధానం ఎన్ని పాఠశాలలు ఎంత మందికి కుడుతున్నారు తదితర అంశాలను సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తుందని అలాగే సకాలంలో దుస్తులు అందివ్వాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతు జిల్లాలో 667 పాఠశాలల్లో 47963 విద్యార్థులకు రెండు జతల చొప్పున దుస్తులు కుట్టించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మహేష్ ఎపియం వి. గంగాధర్ సి. సి. పి.విద్యాసాగర్ వి. ఓ. ఏ. బాలే విజయ మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.గంగభావని యూనిట్ సభ్యురాలు పులి సంగీత సుద్దాల జ్యోతి నవ్య విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రక్తపోటు నియంత్రణకు తగిన మార్గాలు పాటించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రక్తపోటు నియంత్రణకు తగిన మార్గాలు పాటించాలని సెక్టార్ 3 డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులకు అవగాహణ కల్పించేందుకు తగిన మార్గాలపై అవగాహన పేర్కొన్నారు. నిత్య వ్యాయామం చేయాలని, ఉప్పు సేవనాన్ని తగ్గించాలని, ధూమపానం, మద్యపానం మానేయాలని, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని, క్రమంగా నిద్రించడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం చేయాలని సూచించారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో చింతకుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏడవ శుక్రవారం సంకట హార చతుర్ది రోజున అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణంచేసారు. మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకుసమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరివొడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు లత, పద్మావతి, శ్రీ నిజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఈనెల 18 న ప్రకృతి వ్యవసాయం పై ఒకరోజు శిక్షణ

సురభి గోశాల ఆధ్వర్యంలో గో ఆధారిత రైతు శిక్షణ శిబిరం.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మండలం తాటి పెల్లి సురభి గోశాల ఆధ్వర్యంలో రైతులకు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గోశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తురగ రాజిరెడ్డి, బండారి కమలాకర్ రావు లు శుక్రవారం తెలిపారు. ఈనెల 18 ఆదివారం ఉదయం 8.00 నుండి సాయంత్రం వరకు సురభి గోశాల ఆవరణలో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ సౌభాగ్యం, సామాన్య ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వికాసం, పర్యావరణ పరిరక్షణ కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపూర్ కు చెందిన దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు నాగరాజు , ప్రకృతి వ్యవసాయ రైతు, శిక్షకులు రవీంద్ర నాయక్, మురళీధర గోశాల నిర్వాహకులు చెన్నమనేని పద్మ, గ్రామ వికాస ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యే ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులు సతీ సమేతంగా హాజరై శిక్షణ పొంది సమాజానికి రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివరాలకు 9440950647 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

జగిత్యాల వార్త



## బుగ్గారంలో భూభారతి సదస్సు పాల్గొననున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్లక్షణ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ ,ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలజిల్లా బుగ్గారంమండల కేంద్రంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుగ్గారం మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి ఐదు రోజులు జైలు శిక్ష

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. తనిఖీలో దేవాండ్ల శ్రీధర్, తండ్రి: పుల్ల రావు , 27 , భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి 482 ఏం జి 100 ఏం ఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగా అతనికి 05 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందనీ ట్రాఫిక్ ఎస్ ఐ మల్లేష్ తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితా పూర్ గ్రామానికి చెందిన నీలం నర్సయ్య కూతురు నీలం మోనిక చిగురు మామిడి మండలం సుందాన గిరి వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు పాలేపు రాజేంద్ర ప్రసాద్, అంకం సతీష్ ,రాజా గౌడ్, ములసపు మహేష్, రాజు ,అంజన్న, రమేష్ ,రాజు, సంతోష్, విజయ్ ,మల్లారెడ్డి, బక్కయ్య తదితరులు ఉన్నారు.